ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం | 28 ఏప్రిల్, 2025 | పేజీలు :08


# ప్రభుత్వ ఆస్పత్రిలో కలెక్టర్ భార్య ప్రసవం



ప్రజాపక్షం/గోదావరిఖని : పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అందరికి ఆదర్శంగా నిలిచారు. కలెక్టర్ భార్య విజయ గోదావరిఖని లోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ప్రసవించారు. శనివారం రాత్రి పురిటినొప్పులు రావడంతో వైద్యులు ఆపరేషన్ చేయగా ఆమె పండంటి మగబిడ్డకు జన్మనిచ్చారు. తన భార్య గర్భం దాల్చినప్పటి నుంచి కలెక్టర్ ప్రభుత్వ ఆస్పత్రిలోనే ఆమెకు చికిత్స చేయించారు. దీంతో ఈ దంపతులను అందరూ ప్రశంసిస్తున్నారు.

## కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా

# మేడే ను నిర్వహించండి





ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : దేశంలో కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా మేడే ను నిర్వహించుకోవాలని సిపిఐ జిల్లా పూర్వ కార్యదర్శి గౌతం గోవర్ధన్ కార్మికుల ను కోరారు. ఆదివారం ముత్తారం మండలం లోని కాసర్లగడ్డ గ్రామంలో జరిగిన హమాలీ కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం రాకముందు కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న చట్టాలను, హక్కులను కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం బడా పారిశ్రామిక పెట్టుబడి దారులకు అనుకూలంగా మారుస్తూ, కార్పొరేట్ జపం వల్లిస్తున్నా కేంద్ర ప్రభుత్వాన్ని నిద్ర లేపే విధంగా మేడే వేడుకలను జరుపుకోవాలని ఆయన అన్నారు.కార్మికుల హక్కులను కాలరాస్తు, ప్రజా సంక్షేమాన్ని విస్మరించి పాలన సాగిస్తున్నారని ఆయన ఆరోపించారు. దేశ సంపదను సృష్టిస్తున్న కార్మిక వర్గం చట్టాల అమలు కోసం ఉద్యమాలు నిర్వహించి పాలక ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలని ఆయన పేర్కొన్నారు. ఐక్య పోరాటాల ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన అన్నారు. ముత్తారం మండలం లోని అన్ని గ్రామాల్లో ఉన్న సంఘటిత, అసంఘటిత కార్మికులు ప్రపంచ కార్మిక దినోత్సవం రోజున మేడే పతాకాలను ఆవిష్కరించాలని ఆయన కోరారు. మేడే స్ఫూర్తితో కార్మికులు తమ హక్కుల సాధన కోసం పోరాటాలకు సిద్ధం గా ఉండాలని, 139 వ మేడే వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని ఆయన పేర్కొన్నారు. హమాలీ సంఘం అద్యక్షులు జి.విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాయకులు బాపు రెడ్డి,రాజయ్య,సమ్మయ్య,భీమయ్య,ఓదెలు, సతీష్, రాజ్ కుమార్, చెంద్రమౌళి, దేవేందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## విడిసిలను రద్దు చేయాలని

# బొమ్మగాని ప్రభాకర్ డిమాండ్




వివరాలు లోపలి పేజీల్లో...




తాళ్లరాంపూర్‌లో తెలంగాణ గీత పనివారల సంఘం ఆధ్వర్యంలో తాళ్లరాంపూర్ గౌడ సంఘం భవనంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సుధాకర్‌తో కలిసి మాట్లాడిన గౌడ సంఘం నాయకులు

## నేడు భూభారతి అవగాహన సదస్సు

ప్రజాపక్షం/నిజాంసాగర్: నేడు ఉదయం 10 గం.లకు తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో భూభారతి కొత్త రెవెన్యూ చట్టంపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించబడుతుందని తహసీల్దార్ బిక్షపతి ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఇట్టి కార్ర్యకమం సోమవారం ఉదయం 10 గం.లకు తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించబడుతుందని తెలిపారు. ముగింపు కార్యక్రమానికి కామారెడ్డి జిల్లా కలెక్టర్, ఇతర ప్రజాప్రతినిదులు తదితరులు హాజరవుతున్నారని తహసీల్దార్ పేర్కొన్నారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభకు జిల్లా నుండి జన ప్రవాహం



బిఆర్ఎస్ వాహన శ్రేణిని జెండా ఊపి ప్రారంభించిన జీవన్‌రెడ్డి


వివరాలు లోపలి పేజీల్లో...


## ఉగ్రదాడిలో అమరులకు

# బిసి సంఘం నివాళులు




ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:
కాశ్మీర్ పహాల్గంలో భారతీయులపై జరిగిన టెర్రరిస్టుల దాడికి నిరసనగా చనిపోయిన వారి ఆత్మ శాంతించాలని బిసి సంక్షేమ, అనుబంధ సంఘాల ఆద్వర్యంలో కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. శనివారం సాయంత్రం కరీంనగర్‌లోని మహాత్మాజ్యోతి బా పూలే మైదానంలో బిసి సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ఆద్వర్యంలో నిర్వహించిన కొవ్వొత్తులతో నివాళుల కార్యక్రమంలో కరీంనగర్ ఆర్డీవో మహేశ్వర్, తహసీల్దార్ నరేంద్ర, బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్, రాష్ట్ర కార్యదర్శి కోడూరి పరశురాం గౌడ్‌లు పాల్గొని నివాళులర్పించారు. అనంతరం ఆర్డీవో మహేశ్వర్ మాట్లాడుతూ నిరాయుధులైన పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి చంపడం హేయమైన చర్య అన్నారు. ఈ దాడిని దేశంలోని ప్రజలందరూ ముక్తకంఠంతో ఖండించాల్సిన విషయమన్నారు. భారతీయులపై పాకిస్తాన్ ఉగ్రవాదులు దాడి చేయడం అత్యంత బాధాకరమని, చనిపోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలన్నారు. తీవ్రవాదులను అత్యంత కఠినంగా శిక్షించాలని , ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మాచర్ల అంజయ్య గౌడ్, నాయబ్ తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, గిర్దావర్ పట్టెం శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎడ్ల సురేందర్, మంతెన కిరణ్, దుంపటపల్లి మురళి, మహిళా సంఘం అధ్యక్షురాలు గంగిపెల్లి అరుణ, యువజన సంఘం జిల్లా కార్యదర్శి శీలం అజయ్ కుమార్, జిల్లా నాయకులు ఆకుల సురేష్, తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, వాయిల రాజకుమార్, సాయిరి శరత్ కుమార్, పురుషోత్తం ఆశిష్ గౌడ్, పి.శ్రీనివాస్, రఘు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ సుభిక్షం

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి** :కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ సుభిక్షంగా ఉందని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ, బీ ఆర్ ఎస్ నాయకులు ఎల్. రమణ, మాజీ జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ దావ వసంత, జిల్లా బీ ఆర్ ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావులు అన్నారు.ఆదివారం బీ ఆర్ ఎస్ పార్టీ అవిర్భవ దినోత్సవం సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలోపార్టీ జెండా అవిష్కరణ చేసిన పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, ఎమ్మెల్సీ యల్ రమణ, మాజీ జడ్పీ ఛైర్పర్సన్ దావ వసంత సురేష్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ బి ఆర్ యస్ పార్టీ అవిర్భవ దినోత్సవం, రజతోత్సవ సభ సందర్బంగా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాలలు వేసి..పార్టీ జెండా అవిష్కరణ చేసి అనంతరం జగిత్యాల జిల్లా నుండి సభకు ఇరువై వేల మందికి పైగా తరలివెళ్తున్నామని తెలిపారు. జగిత్యాల జిల్లాకు ఇచ్చిన జన సమీకరణ చేశామని, అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకొని గ్రామాల్లో, పట్టణాల్లో జెండా ఆవిష్కరణ చేసుకొని రజతోత్సవ సభ వరంగల్ కు బస్ లు, కార్లు, స్వంత వాహనాల్లో తరలి వెళ్తున్నామని తెలిపారు.ఎమ్మెల్సీ యల్ రమణ . మాట్లాడుతూ తెలంగాణ జాతి పిత కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి ప్రపంచంలోనే తెలంగాణ రాష్ట్రానికి గుర్తింపు తెచ్చారని,కవిత తెలంగాణ రాష్ట్రంలోని 33 శాతం మహిళ రిజార్వేషన్లు,మహిళ చైర్మన్లు, కార్పొరేటర్లు, ఎంపీటీసీ లు, సర్పంచులతో సమావేశాలు నిర్వహించి సభ కు తరలి వెళ్తున్నరని పేర్కొన్నారు..దావ వసంత్ సురేష్ మాట్లాడుతూ బి ఆర్ యస్ పార్టీ 25వసంతాలు పూర్తి చేసుకొని నేడు రజతోత్సవ సభ ఎల్కతుర్తిలో జరగబోతున్నదన్నారు.గులాబీ జెండా ప్రజల గుండెల్లో ఉందని తెలంగాణ సంక్షేమ, అభివృద్ధి ప్రదాత కేసీఆర్ ప్రజల గుండెల్లో ఉన్నారని, రజతోత్సవ సభ కోసం ఎమ్మెల్సీ కవిత జగిత్యాల నియోజకవర్గ సమావేశము ఏర్పాటు చేసి దిశ నిర్దేశం చేశారన్నారు., ఎమ్మెల్సీ యల్ రమణ మాజీ మంత్రి రాజేశం గౌడ్ ల తో సమన్వయము చేసుకుంటూ జిల్లా బి ఆర్ యస్ అధ్యక్షులు విద్యాసాగర్ రావు ఆధ్వర్యంలో సభకు వెళ్తున్నామని తెలిపారు., జగిత్యాల నియోజకవర్గం నుండి 5 వేల మందికి పైగా సభకు వెళ్తున్నామని తెలియజేశారు.



## గాయత్రి సేవా సమితి అన్నదానం

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్** : పెద్దపల్లి పట్టణంలోని జెండా చౌరస్తా వద్ద గాయత్రి సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. అమావాస్య అన్న ప్రసాదం కార్యక్రమంలో భాగంగా 23వ మాసం సందర్భంగా దాతలు రాటి ఫ్యామిలీ కృతిక ఫ్యాషన్ మాల్ వారి కోరిక మేరకు నిర్వహించినట్లు తెలిపారు. గత 22 నెలల నుండి దాతల సహకారంతో విజయవంతంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమం కొనసాగుతుందని నిర్వాహకుడు కాసనగొట్టు వినయ్ చెప్పారు. ఈకార్యక్రమంలో గాయత్రి సేవ సమితి సభ్యులు రావికంటి రాజు, చిట్టిమల్ల రవి, పైడా నరేందర్, కటకం సత్యనారాయణ ,నాగమల్ల శ్రీనివాస్, ముస్త్యాల ప్రదీప్, బొల్లం శ్రీనివాస్, కాసనగొట్టు శ్రీనివాస్, సంకీస ఆంజనేయులు పాల్గొన్నారు.

## ఛత్తీస్‌గడ్ హత్యకాండలో ఆదివాసీ గిరిజనులే బలి!

**ప్రజాపక్షం/పాలకుర్తి** : చత్తీస్ఘడ్‌లో కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తున్న ఆపరేషన్ కగార్ హత్యకాండలో ఇప్పటివరకు 470 మరణిస్తే అందులో 300 మంది అమాయక ఆదివాసి గిరిజనులే ఉన్నారని పౌరహక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు శ్రీపతి రాజగోపాల్ అన్నారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం జయ్యారంలో కామ్రేడ్ చీమల నర్సయ్య అలియాస్ జోగన్న మొదటి వర్ధంతి సభ జరిగింది. ఖనిజ వనరులను కార్పొరేట్ కంపెనీలకు అప్పగించేందుకు చత్తీస్ఘడ్‌లో హత్యకాండను కొనసాగిస్తున్నారని ఆరోపించారు. తుపాకులు పట్టుకున్న మావోయిస్టులు చర్చలకు సిద్ధమని చెబుతున్న వినకుండా కేంద్ర మంత్రి అమిత్‌షా నరమేధానికి పాల్పడుతున్నారన్నారు. గత ఏడాది చత్తీస్ఘడ్‌లో కగార్ ఆపరేషన్‌లో జయ్యారానికి చెందిన చీమల నర్సయ్య తోపాటు మరొ 11 మంది మావోయిస్టులు అమరులైనట్లు తెలిపారు. సీనియర్ జర్నలిస్టు సీపెల్లి రాజేశం అధ్యక్షతన జరిగిన ఈ వర్ధంతి సభలో వివిధ ప్రజా సంఘాల నాయకులురాజమల్లయ్య, రాజన్న, మల్లన్న, కొమురయ్య, జూపెల్లి సుధాకర్, స్వామి, సుదర్శన్, గంగాధరి రమేష్‌గౌడ్, నర్సయ్య కుటుంబ సభ్యులు రాజక్క, నారాయణ, సునీత, లక్ష్మి, నర్సయ్యలు పాల్గొన్నారు.

## జిల్లా ప్రైవేట్ పీఈటీల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక




**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** జిల్లా ప్రైవేట్ పీఈటీల సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నెల 20న సంఘానికి అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారులను , గౌరవాధ్యక్షులను ఎన్నుకోగా ఆదివారం జ్యోతినగర్‌లోని జీనియస్ చెస్ అకాడమీలో జరిగిన జిల్లా ప్రైవేట్ పీఈటీల సంఘం సమావేశంలో పూర్తి స్థాయి కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు సంఘం అధ్యక్ష కార్యదర్శులు, కోశాధికారి బత్తిని శ్రీధర్ గౌడ్, దారం గౌతమ్ రెడ్డి, కంకటి అనూప్ కుమార్‌లు తెలిపారు. జిల్లా ప్రైవేట్ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం ముఖ్య సలహాదారులుగా సిలివేరి మహేందర్, సలహాదారులుగా కె.లక్ష్మి నారాయణ, ఉపాధ్యక్షులుగా కొరిమి సంతోష్ కుమార్, బి.మహేష్, ఎండి ముఫాజిల్, గోలి సుధాకర్, సంయుక్త కార్యదర్శులుగా ఎం.వికాస్, ఎం.ఆనంద్, జి.శివ, బి.ప్రశాంత్, నిర్వహణ కార్యదర్శిగా మహిపాల్‌తో పాటు 15 మంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదే విధంగా మహిళా విభాగం కన్వీనర్‌గా పుష్పలతను ఎన్నుకున్నారు. ఈ సంధర్భంగా బత్తిని శ్రీధర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రైవేట్ పీఈటీల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సంఘం కార్యకలాపాలు కొనసాగిద్దామని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం డిఎస్సీ నోటిఫికేషన్ ఇప్పుడా.. అప్పుడా అంటున్న నేపథ్యంలో రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పిఈటి పోస్టులను భర్తీ చేసేలా అదే విధంగా ప్రతి ఒక్క పాఠశాలలో పిఈటి పోస్టు కేటాయించే విధంగా సంఘం ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. దారం గౌతమ్ రెడ్డి, కంకటి అనూప్ కుమార్లు మాట్లాడుతూ వేసవి సెలవుల్లో సమ్మర్ క్యాంపులను ప్రభుత్వ పరంగా నిర్వహిస్తే అందుకు ప్రైవేట్ వ్యాయామ విద్య ఉపాధ్యాయుల నుంచి సహకారం అందిస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ పీఈటీలు, కోచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణకు శనిలా పట్టుకున్న కాంగ్రెస్



**ప్రజాపక్షం/ధర్మపురి:** అనేక మోస పూరిత వాగ్దానాలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం, పాలన చేతకాక అన్ని రంగాలను కుదేలు చేస్తూ ప్రజానీకానికి శనిలా పట్టుకుందని దీని పీడ విరగడయి మరో మూడేళ్లలో కేసిఆర్ నాయకత్వంలో స్వర్ణ యుగం రాబోతుందని ఉమ్మడి కరీంనగర్ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ డా. ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి అన్నారు. జగిత్యాలజిల్లా ధర్మపురి పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఆదివారం బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ వరంగల్ జిల్లా ఎల్కతుర్తి వద్ద ఆదివారం జరుగుతున్న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల సభకు ధర్మపురి నియోజకవర్గం నుండి ఐదువేల మంది ఉత్సాహంగా బయలుదేరుతున్నామని అన్నారు. కేసిఆర్ నాయకత్వంలోని గల బిఆర్ఎస్ ప్రభుత్వంలో 10ఏళ్ల ప్రగతిని ఒకటిన్నర ఏళ్ల కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం కాలరాసిందని దయ్యబట్టారు. కేసిఆర్ అంటే అభివృద్ధి, ప్రాజెక్టులు, నీళ్లు, పెన్షన్లు, మెడికల్ ఆసుపత్రులు, గురుకులాలు ఇలా చెప్పుకుంటే అనేక సంక్షేమ పథకాలు అమలు కాగా, ఏ ఒక్కటి చేతగాక కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసిందని శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలందరూ ఇప్పుడు కేసిఆర్‌ను ముఖ్యమంత్రిగా చూడాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో మళ్లీ అధికారం బిఆర్ఎస్‌దేనని అన్నారు. ఆరు గ్యారంటీలు అమలు చేసే దాకా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలిపెట్టబోమని తెలిపారు. అనంతరం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ నాయకత్వంలో నాయకులు, కార్యకర్తలు వివిధ వాహనాలలో ఎల్కతుర్తి సభకు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ చైర్మన్ అయ్యోరి రాజేష్, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, వైస్ చైర్మన్ ఇందారపు రామయ్య, మాజీ కౌన్సిలర్లు కార్తీక్, వేణుగోపాల్, అశోక్, యూసుఫ్, పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆకుల రాజేష్, నాయకులు సంగి శేఖర్, స్థంభం కాడి మహేష్, ఆసిఫ్, శ్యాం, బాలరాజు, ఇక్రం, రాజన్న, రవి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలిన గులాబీ శ్రేణులు

**ప్రజాపక్షం/ముత్తారం** : హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి లో ఆదివారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాల నుండి భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు,నాయకులు, ప్రజలు తరలివెళ్లారు.పార్టీ అధినేత కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు ఈ ప్రాంత మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పిలుపుమేరకు ఆర్టీసీ, ప్రైవేట్ ప్రత్యేక బస్సులతో పాటు కార్లు ఇతర వాహనాలలో అధిక సంఖ్యలో మంది ఉద్యమ తరహాలో తరలివెళ్లారు.అంతకుముందు మండల పరిధిలోని గ్రామ గ్రామాన బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుల ఆధ్వర్యంలో పార్టీ జెండా పండుగను జరుపుకున్నారు.

## ఉగ్రదాడికి నిరసనగా రేపు పెద్దపల్లి బంద్

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి** : ఈనెల 22న కాశ్మీర్ అనంత నాగ్ జిల్లా పహాల్గామ్ లో యాత్రికులపై పాకిస్థాన్ ఉగ్రవాదుల దాడి చేసి 28 మందిని చంపిన ఘటనను పెద్దపల్లి ఛాంబర్ ఆఫ్ కామర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కమల్ కిషోర్ శారడ, సయ్యద్ మస్రత్, కోశాధికారి కొమురవెల్లి జయప్రకాష్ ఖండించారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉగ్రవాదుల చర్యలను నిరసిస్తూ ఈనెల 29 న మంగళవారం పెద్దపల్లి బందుకు పిలుపునిస్తున్నట్లు తెలిపారు. పెద్దపల్లి పట్టణంలోని వ్యాపారస్తులు స్వచ్ఛందంగా బందులో పాల్గొనాలని కోరారు. లారీ అసోసియేషన్, ఆటో యూనియన్, కూరగాయల మార్కెట్, ఆటోలు, వ్యాన్ అసోసియేషన్, ఇతర ఇండస్ట్రీ సంస్థలు బందుకు మద్దతు ప్రకటించారని తెలిపారు. మంగళవారం సాయంత్రం 5 గంటల వరకు బందు పాటించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మాదూరి వినోద్ కుమార్, దేవరకొండ రాజు, వనపర్తి శ్రీనివాస్, కొత్తపల్లి సత్యనారాయణ, తాహెర్ ఖాన్, లక్ష్మి నారాయణ, అఖిల్, ఖరీం, యూసుఫ్, తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తిలో బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

**ప్రజాపక్షం/పాలకుర్తి** : పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం ఘన్ శ్యామ్‌దాస్‌నగర్‌లో మాజీ ఎమ్పీటీసీ, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు బండారి కిరణ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ 25వ ఆవిర్భావ దితన్సోవం వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండాను కిరణ్ ఎగరవేశారు. అనంతరం వరంగల్ జిల్లాలో జరిగే రజతోత్సావాలకు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు, ప్రజలు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ముత్యాల కనకయ్య, గుర్రం నంబయ్య, చంద్రపట్ల మధుకుమార్, కన్నం శ్రీకాంత్, కలువల సంతోష్, అక్కపాక శ్రీకాంత్, ఖమ్రూ, రమేష్, లక్ష్మ ణ్, సాగర్, రాజు పాల్గొన్నారు.

## పహాల్గామ్ ఉగ్రదాడికి ముస్లింల నిరసన

**ప్రజాపక్షం/ వేములవాడ:** కశ్మీర్‌లోని పహాల్గాంలో జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ మృతులకు సంతాపం తెలుపుతూ శుక్రవారం వేములవాడ పట్టణంలోని అన్ని మసీదుల వద్ద శుక్రవారం నమాజ్ అనంతరం ముస్లింలు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ ముస్లిం కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ అక్రం మాట్లాడుతూ జమ్ము కాశ్మీర్ లోని పహాల్గాం పర్యాటక ప్రదేశాలను సందర్శించడానికి వెళ్లిన 27 మంది పర్యాటకులను విచక్షణరహితంగా దాడి చేసి తుపాకులతో కాల్చి చంపిన ఉగ్రవాదుల చర్యలను దేశంలోని అందరూ కుల మతాలకతీతంగా ప్రతి ఒక్కరూ ఈ ఘటనను ఖండించాలని అన్నారు. ఇది పిరికిపందల చర్యగా అభివర్ణించారు. దుండగులను కేంద్ర ప్రభుత్వం గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా ప్రత్యేక భద్రత ను పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. దేశ ప్రజలు ఐక్యతతో దుశ్చర్యలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ ముస్లిం కమిటీ కార్యదర్శి షాహిద్ పాషా, కోశాధికారి ముషాహిద్ లతో పాటు మసీదు అధ్యక్షులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, మత పెద్దలు, ముస్లిం యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మే డే వేడుకలను జయప్రదం చేయాలి

**ప్రజాపక్షం/ముస్తాబాద్ :** ముస్తాబాద్ మండలంలోని వివిధ గ్రామాలలో చిప్పలపల్లి గూడెం మద్దికుంట గ్రామాలకు సిఐటియూ జిల్లా వివిధ కార్మిక సంఘాల నేతలు మే డే సందర్భంగా కరపత్రం ఆవిష్కరించి ముందస్తు కార్మికులకు మే డే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా చిప్పలపల్లి భవన నిర్మాణ కార్మిక సంక్షేమ సంఘ సభ్యులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసి అదే విధంగా గూడెం భవన నిర్మాణ కార్మిక సంక్షేమ సంఘం మే డే ఉత్సవాలు జయప్రదం చేయాలని కోరారు. కార్మికులంతా ఐక్యంగా ఉండాలని అదే విధంగా మద్దికుంట గ్రామం భవన నిర్మాణ సంక్షేమ సంఘం హామాలీ సంఘం మేడే కార్యక్రమాన్ని నిర్వహించి జెండా కార్యక్రమం పాల్గొనాలని ముస్తాబాద్ మండల కేంద్రంలో అన్ని గ్రామాలలో సిఐటియూ జెండా ఎగరవేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సిఐటియూ జిల్లా అధ్యక్షుడు ఎగమాటి ఎల్లారెడ్డి, బిల్డింగ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మిట్టపల్లి రాజమల్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు గీస భిక్షపతి, సంఘం దేవయ్య, పిట్ల రాజు, రాజమల్లు, శ్రీనివాస్, నర్సింహులు, అన్ని



గ్రామాల అధ్యక్షులు ఉపాధ్యాక్షులు భవన నిర్మాణ కార్మిక సంక్షేమ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రాంత అభివృద్ధి కోసం పాటుపడిన వ్యక్తి మల్లారెడ్డి



**ప్రజాపక్షం/సారంగపూర్:** మల్లారెడ్డి ఒక వ్యక్తిగా కాకుండా ఒక శక్తిగా ఈ ప్రాంత అభివృద్ధి కొరకు పాటుపడినటువంటి గొప్ప నాయకుడని మాజీ మంత్రివర్యులు తాటిపర్తి జీవన్‌రెడ్డి అన్నారు. జగిత్యాల ఇల్లా సారంగపూర్ మండల కేంద్రంలో ఆదివారం కొండ్ర మల్లారెడ్డి 15వ వర్ధంతి కార్యక్రమంలో జీవన్‌రెడ్డి పాల్గొని మల్లారెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ ఒక రాజకీయ పార్టీకి అనబంధంగా ఉన్నప్పటికి కూడా కేవలం రాజకీయ పార్టీకే పరిమిం కాకుండా అందరివాడిగా గుర్తింపు పొందినటువంటి నాయకుడు అన్నారు. మల్లారెడ్డి ప్రజా జీవితంలో వారికున్న అనుభవం ప్రధానంగా గ్రామీణ ప్రాంతంలో ఉన్నటువంటి సమస్యలు రైతాంగం కానీ రైతుల కూలీలు కానీ ఈ ప్రాంతం అటవీ ప్రాంతం అడవిపై ఆధార పడే అటువంటి గిరిజన బిడ్డలకు ఇప్పుడు ఏ సమస్య వచ్చినా అండగా నిలబడేవారని సహకారరంగం సంస్థ బలోపేతం కొరకు , ఉమ్మడి జిల్లాలోనే గ్రంధాలయ చైర్మన్‌గా సేవలని అందించారన్నారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి, కుమారులు సారంగపూర్ మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండ్ర రాంచంద్రరెడ్డి, సీనియర్ పాత్రికేయులు సాక్షి కొండ్ర సుబ్బారెడ్డి, బీర్‌పూర్ మాజీ ఎంపీపీ రమేష్, మాజీ జడ్పీటిసి సరళ, మాజీ సర్పంచ్ రాజేంధర్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తేలు రాజు, మాజీ ఎంపీటిసి లక్ష్మణ్, నాయకులు మహంకాళి రాజన్న, రాజిరెడ్డి, తోట మల్లయ్య, ప్రజెంట్ రమేష్, ప్రసాద్‌గౌడ్ శ్రీనివాస్, లక్ష్మీ నారాయణ, పూర్ణచందర్‌రెడ్డి, ఎస్ శేఖర్, బి మహేష్, బీర్‌పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుభాష్ యాదవ్, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటిసిలు నాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ సంబరాలు

**ప్రజాపక్షం/సారంగపూర్:** జగిత్యాల జిల్లా సారంగపూర్ మండలంలోని అన్ని గ్రామాలలో ఆదివారం బిఆర్ఎస్ నాయకులు పార్టీ జెండా ఎగురవేశారు. పార్టీ వజ్రోత్సవాల సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు తేలు రాజు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పార్టీ కండువాలు ధరించారు. పార్టీ జెండా ఎగురవేసి సంబరాలు జరుపుకున్నారు. వరంగల్‌లో జరిగే వజ్రోత్సవాలకు మండలం నుండి భారీగా కార్యకర్తలను తరలిస్తున్నామని తగిన వాహనాలు ఏర్పాటుచేశామని రాజు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 25 ఏండ్లలో తెలంగాణ అభివృద్ధికై బిఆర్ఎస్ పార్టీ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అనంతుల గంగారెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ సాగి సత్యంరావు, మాజీ సర్పంచ్ వెంకటేష్, నాయకులు సాంబారి గంగాధర్, ఎండబెట్ల ప్రసాద్, బి. వెంకటేష్, జలంధర్ తదితరులు పాల్గొన్నారు

## రామగుండంలో బిఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకలు

**ప్రజాపక్షం/రామగుండం :** రామగుండం పట్టణంలో బిఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకలను ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు బొడ్డుపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా జరిపారు. అంబేడ్కర్‌చౌక్ వద్ద బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బిఆర్ఎస్ రజతోత్సావాలకు బొడ్డుపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆ పార్టీ రామగుండం పట్టణ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. రజతోత్సవాలకు వెళ్లే బస్సులను రాష్ట్ర నాయకుడు కౌశిక హరి ప్రారంభించారు. సుమారు 250 మంది పార్టీ శ్రేణులు వరంగల్ సభకు తరలివెళ్లారు. మాజీ కార్పొరేటర్స్ కౌశిక లత, కన్నూరి సతీష్‌కుమార్, ముదం శ్రీనివాస్, నాయకులు ముస్తాఫా, మద్దికుంట శంకర్, ఉప్పరి లక్ష్మణ్, శివరాత్రి గంగాధర్, దారంగుల కుమార్, మాడిశెట్టి రవి, ఆసాది వేణుగోపాల్, సారయ్యనాయక్, కుక్క గంగప్రసాద్, కత్తెరమల్ల నర్సింగ్, మాచర్ల నరేష్, పి.జస్వంత్, కాగితాల సాయికృష్ణ, ఆసంపల్లి ఉదయ్, దురిశెట్టి శ్రీనివాస్, ఉటూరి లచ్చన్న, షేక్ సజ్జు, బోల్ల శ్రావణ్, బాబర్, గూడూరు వెంకన్న, వసంత్‌కుమార్, రాజేష్, నాయక్, కసిపేట నరేష్‌లు పాల్గొన్నారు.



## రామగుండంలో ఎల్లమ్మ బోనాలు ప్రారంభం

**ప్రజాపక్షం/రామగుండం :** పెద్దపల్లి జిల్లా అబాది రామగుండంలో శ్రీరేణుక ఎల్లమ్మ బోనాల పండుగ ఉత్సవాలు గౌడ కులస్తుల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. జాతరలో భాగంగా మొదటి రోజున ఎలమ్మ ఆలయ నిర్మాణ కర్త దివంగత బందారపు లక్ష్మయ్యగౌడ్ ఇంటి నుంచి అబాది రామగుండంలోని గుడి వరకు మహిళలు బోనాలతో ఊరేగింపుగా తరలివెళ్లారు. కళాకారుల డప్పు చప్పుళ్లు, నృత్యాలతో బోనాల పండుగ ఊరేగింపు రామగుండం పట్టణంలో మార్మోగింది. సోమవారం అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మంగళవారం ఉదయం పాలపొరక, పుట్టపూజ, సాయంత్రం బందారపు లక్ష్మయ్యగౌడ్ ఇంటి నుంచి పెద్ద ఎత్తున బోనాల ఊరేగింపు, మొక్కుల చెల్లింపు కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ నాయకులు బందారపు బుగ్గరాములుగౌడ్, గోపగోని వెంకట్రాములుగౌడ్, బందారపు మల్లిఖార్జున్‌గౌడ్, సింగం సత్తయ్యగౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు గున్నాల క్రిష్ణమూర్తిలు పాల్గొన్నారు.



## ఉగ్ర దాడిని ఖండించిన ధూప దీప నైవేద్య అర్చకసంఘం

**ప్రజాపక్షం/వేములవాడ:** జమ్మూ కాశ్మీర్లోని పహెల్గాం జిల్లాలో అమాయక పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తు. ఈ అమానవీయ చర్యకు పాల్పడిన ఉగ్రవాదులకు దీని వెనుక ఉన్న కుట్ర దారులను అత్యంత కఠినమైన శిక్ష వేయవలసిందిగా కొరుతూ మరణించే వారికి ఆత్మ శాంతి చేకూరాలని రెండు నిమిషాల మౌనాన్ని పాటించారు, బాధితుల కుటుంబాలకు వేములవాడ మండల ధూప దీప నైవేద్య ఆచక సంఘం ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా దుపతి దీప నైవేద్య ఆర్చక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గొంగళ్ళ రవికుమార్, వేములాడ మండల అధ్యక్షులు చర్లపల్లి లక్ష్మీ కాంతం, మరింగంటి మధుసూదనా చారి, చంద్రగిరి దాశరథి, బాయ్ మిథున్ శర్మ, గొంగళ్ల నాగరాజు, సముద్రాల నరసింహా మూర్తి, గొంగళ్ళ మహేశ్వర్, చందనం జగన్, మాసం మల్లేశం, రాజయ్య, మారం రాజేశం, చక్రవర్తుల శ్రీనివాస్, వేములవాడ దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలిన గొల్లపల్లి గులాబీ సేన

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఆదివారం నిర్వహిస్తున్న బీఆర్ ఎస్ సభకు జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల నుంచి భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు,నాయకులు ప్రజలు తరలి వెళ్లారు .ఈ ప్రాంత పార్టీ సీనియర్ నేత ధర్మపురి మాజీ ఎమ్మెల్యే ,మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పిలుపుమేరకు ఏర్పాటుచేసిన బస్సులు, కార్లు,టాక్సీ లతోపాటు ఇతర వాహనాలలో వందలాదిమంది ఉద్యమ తరహాలో సభకు తరలి వెళ్లారు .ఉదయం మండల పరిధిలోని 27 గ్రామాలలో బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుల ఆధ్వర్యంలో పార్టీ జెండా ఎగురవేశారు .అలాగే గొల్లపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర బి ఆర్ ఎస్ నాయకులు జెండా ఎగరవేశారు .ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం ,బొల్లం రమేష్ ,కచ్చు కొమురయ్య,మారం రాజశేఖర్ ,కోమల్ల జలంధర్ ,కలకోట సత్యం ,సామల వీరస్వామి ,శ్రీనివాస్ ,లింగారెడ్డి ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## జగిత్యాల జిల్లా కవులకు హైదరాబాద్ రవీంద్ర భారతిలో సన్మానం

**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ జనజాగృతి కళా సమితి ఆధ్వర్యంలో కవి సాయంత్రం సోషల్ మీడియా గ్రూపు ఏడవ కవి సమ్మేళనం కార్యక్రమం ఆదివారం రోజున హైదరాబాద్ రవీంద్ర భారతి కళా క్షేత్రంలో జరిగింది. రెండు రాష్ట్రాల నుండి పలువురు కవులు, రచయితలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన కవయిత్రి మార విజయలక్ష్మి , ఐకేపీ ఎపియం కవి వోదెల గంగాధర్ కి శాలువతో సన్మానించిన సినీ గేయ రచయిత మౌనశ్రీ మల్లిక్, కరీంనగర్ ఫిల్మ్ సొసైటీ అధ్యక్షులు పొన్నం రవి చంద్ర, కవి సాయంత్రం గ్రూపు అధ్యక్షులు ముక్కెర సంపత్ చేతుల మీదుగా జ్ఞాపికలను అందజేసి సన్మానించడం జరిగింది. సన్మానం పొందిన కవులను జిల్లాకి చెందిన కెవి నరేందర్, బూర్ల చంద్రశేఖర్, గుండేటి రాజు, కట్టి వేణు, చింతల గంగాధర్, శ్రీలక్ష్మి , లావణ్య, లక్ష్మి , మాడిశెట్టి శ్రీనివాస్, అనిత, బండి విజయ్, కోల శ్రీనివాస చక్రవర్తి పలువురు అభినందించారు.

## కరాటేలో బ్రౌన్ బెల్ట్ సాధించిన విద్యార్థులు

**ప్రజాపక్షం / ఇబ్రహీంపట్నం :** కరీంనగర్ పట్టణంలో ఆదివారం జరిగిన జిల్లా కరాటే ప్రధాన శిక్షకులు బొల్లి ఐలయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ జపాన్ కరాటే బ్రౌన్ బెల్ట్ పరీక్షలో జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన వి. హరిప్రీత్, ఏ. హృషికేష్, జె. హర్షవర్ధన్, ఉత్తీర్ణత సాధించారు. బ్రౌన్ బెల్ట్‌లో ఉత్తీర్ణత సాధించిన ముగ్గురు విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కరాటే శిక్షకులు రాపోలు సుదర్శన్ బెల్టులు, ప్రశంస పత్రాలను ప్రతిభ కనబరిచిన కరాటే విద్యార్థులకు అందజేశారు. కాగా ఈ కరాటే పోటీలలో జిల్లాలోని వివిధ మండలాల నుండి సుమారు వంద మంది కరాటే విద్యార్థులు పాల్గొన్నట్లు జగిత్యాల జిల్లా షోటోఖాన్ కరాటే జిల్లా ప్రధాన శిక్షకులు ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కరాటే శిక్షకులు నవీన్, తల్లిదండ్రులు, కరాటే విద్యార్థులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**ప్రజాపక్షం / ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలోని శ్రీ చైతన్య భారతి విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో 200506లో ఎస్సెస్సీ చదివిన నాటి విద్యార్థులు ఆదివారం అదే పాఠశాలలో కలుసుకుని ఉత్సాహంగా గడిపారు. ఆత్మీయ సమ్మేళనంతో ఒక్కటై నాటి తీపిగుర్తులను నెమరువేసుకున్నారు. విద్యా బుద్ధులు నేర్పిన గురువులు సంగనబట్ల రామకృష్ణయ్య, వొజ్జల శ్రీకాంత్, చాద వంశీ, జొన్న నవీన్, బొజ్జ సతీష్, ఫణి భూషణ్, నీరజ, యమున, నాగరాణి, లక్ష్మి లను శాలువాలతో సన్మానించారు. పాఠశాల కరస్పాండెంట్ రామకిష్టయ్య మాట్లాడుతూ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు ఉన్నత స్థానంలో ఉండి, ఎంతో దూరంలో ఉన్నప్పటికి కార్యక్రమానికి హజరవడం అలాగే విద్యాబుద్ధులు నేర్పి వారి ఉన్నతికి కారణమైన ఉపాధ్యాయులను గౌరవించుకోవడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో 200506 విద్యార్థులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభకు భారీగా తరలిన బిఆర్ఎస్ నాయకులు

**ప్రజాపక్షం / ఇబ్రహీంపట్నం :** వరంగల్ జిల్లా ఎల్కతుర్తి ఎక్స్‌రోడ్‌లో ఆదివారం జరుగుతున్న బిఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభకు జగిత్యాలజిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు వివిధ వాహనాలలో ఆదివారం తరలివెళ్లారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నేమూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో పార్టీ జెండాను గ్రామ శాఖ అధ్యక్షుడు రెబ్బటి రాజేందర్ ఆవిష్కరించారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ నాయకులు వాహనాలలో ఎల్కతుర్తి బహిరంగ సభకు బయ

## సభకు బయలుదేరిన నాయకులు

**ప్రజాపక్షం / మల్లాపూర్ :** వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తిలో నిర్వహిస్తున్న బిఆర్ఎస్ రజతోత్సవ సభ మండల బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జెండా ఊపి బస్సు యాత్రను ప్రారంభించారు. తరలివెళ్లిన వారిలో నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# అమరవీరుల స్తూపం వద్ద కొవ్వొత్తుల నివాళులు

ప్రజాపక్షం/ వేములవాడ టౌన్: ఏప్రిల్ 22న కాశ్మీర్ లోని పహల్గామ్ ప్రాంతంలో టూరిస్టులపై ఉగ్రవాదులు విచక్షణారహితంగా జరిపిన కాల్పుల్లో 28 మంది అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విషాదాన్ని కలిగించింది. ఈ అమానుష దాడి దేశవ్యాప్తంగా తీవ్ర కలకలాన్ని రేపింది. ఈ దారుణ ఘటనను నిరసిస్తూ, ఉగ్రవాదం నశించాలి అంటూ నినాదాలు చేస్తూ, వేములవాడ పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశ సమగ్రతను భగ్నం చేయాలనే ఉద్దేశంతో ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్న ఉగ్రవాదులను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించరాదన్నారు. ఒకవైపు మన సైనిక బలగాలు దేశ రక్షణ కోసం నిత్యం అపార త్యాగాలు చేస్తుంటే, అశాంతి కలిగించడమే లక్ష్యంగా ఉగ్రవాదులు అమాయకులపై దాడులకు పాల్పడుతున్నారు అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దేశ ప్రజలంతా కుల, మతాలకతీతంగా ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఒక్కటై, జాతీయ ఐక్యతను ప్రతిబింబించాలన్నారు. ఉగ్రవాదాన్ని రూపుమాపడానికి మరింత కఠినమైన



చట్టాలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని కోరారు. అమాయకుల ప్రాణాలను బలిగొన్న అరాచకులపై కేంద్రం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఉగ్రదాడిలో మరణించిన వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతున్నామన్నారు.

## గోదావరిఖనిలో గులాబీ జెండా పండుగ

ప్రజాపక్షం/గోదావరిఖని : తెలంగాణ బిడ్డలను కడుపులో పెట్టుకుని కాపాడింది తొలి సీఎం కేసీఆర్ అని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. ఆదివారం గోదావరిఖనిలో బిఆర్ఎస్ పార్టీ 25వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండాను చందర్ ఎగురవేశారు. ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించింది గులాబీ జెండా అన్నారు. కుంభమేళా తరహాలో కెసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవాల సభను నిర్వహిస్తున్నామన్నారు. రామగుండం నియోజకవర్గం నుంచి 5 వేల మంది గులాబీ సైనికులు బయలుదేరి వెళ్తున్నట్లు తెలిపారు. కేసీఆర్ సాధించిన పదేళ్ల ప్రగతి తిరిగి వెనక్కి వెళ్లిందని, ప్రజలు మళ్లీ కేసీఆర్ సీఎం కావాలని కోరుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పిటి.స్వామి, కౌశిక హరి, పెంట రాజేష్, పాముకుంట్ల భాస్కర్, చెలకలపల్లి శ్రీనివాస్, మెతుకు దేవరాజ్, నూనె శరత్‌కుమార్, ఇరుగురాళ్ల శ్రావణ్, చింటూ, బచ్చాల రాములు, వెంకటేష్, కర్రి ఓదేలు పాల్గొన్నారు.

## సేవా సమితి ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణం

ప్రజాపక్షం/చొప్పదండి: చొప్పదండి మండలం లోని గుమ్లాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయం దేవాలయ కమిటీ ఆహ్వానం మేరకు సాయి మహిళా సేవా సమితి ప్రధాన సభ్యులు దండె



లావణ్య ఆధ్వర్యంలో 11 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం చేపట్టారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని తిలకించారు. సేవా సమితి బృందం చాలా అద్భుతంగా పారాయణం చేశారని ఆలయ కమిటీ అభినందించారు. మరోసారి సేవా సమితిని ఆహ్వానిస్తామని తప్పకుండా రావాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం షిర్డిసాయి భజన మండలి బృందం సంకీర్తనలు చేశారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు, భజనమండలి సభ్యులు దండె లావణ్య, దూస లావణ్య, స్వతంత్ర భారతి, దండె జమున, రమాదేవి, కావ్య, బ్రాహ్మణపల్లి లత, వెంగళ భారతి, కొత్తపెల్లి మంజు, తిక్క అనురాధ, దండె లింగన్న, దూస రాము, పూదరి లస్మయ్య, రాములు, కొక్కుల మునీందర్, మంచికట్ల మల్లేశం, బత్తుల రవి, బ్రాహ్మణపల్లి నారాజు చారి తదితరులు పాల్గొన్నారు.

## 'యశోద'లో మహిళకు హై రిస్క్ కరోనరీ స్టెంటింగ్ విజయవంతం

ప్రజాపక్షం/కరీంనగర్: గుండెకు సంబంధించిన వ్యాధులకై ఒకప్పుడు అమెరికా వంటి విదేశాలకు వెళ్లి చికిత్స తీసుకునేవారని, ప్రస్తుత కాలంలో హైదరాబాదులోనే అధునాతన టెక్నాలజీని వినియోగించి రోగికి సులభతరం చేస్తున్నట్లు సోమాజిగూడ యశోద ఆసుపత్రికి చెందిన ప్రముఖ ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ ఎండి,డిఎం డాక్టర్ జగదీష్ మాదిరెడ్డి తెలిపారు. కరీంనగర్‌లోని యశోధ మెడికల్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సోమాజిగూడలోని యశోధ ఆసుపత్రిలో కరీంనగర్‌కు చెందిన ఆడెపు విజయ అనే వృద్ధ మహిళకు హైరిస్క్ కరోనరీ స్టెంటింగ్ ప్రక్రియ విజయవతంగా జరిగిందని వివరించారు. గతంలో వృద్ధాప్యం, దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధి కారణంగా బైపాస్ సర్జరీకి అనర్హురాలిగా భావించబడిందని, రోగికి గుండెలో విస్తృతమైన కాల్సిఫైడ్ కరోనరీ ఆర్టరీ వ్యాధి ఉన్నట్లు నిర్ధారణ జరిగిందని తెలిపారు. గుండె రక్తనాళాల్లో పేరుకుపోయిన కాల్షియంను విచ్ఛిన్నం చేయడానికి ఆర్బిటల్ అథెరెక్టమీని ఉపయోగించామని తెలిపారు. స్టెంట్ పరిమాణాన్ని ఖచ్చితంగా నిర్ణయించడానికి, స్టెంట్ సరిగ్గా ఉంచబడిందో లేదో తనిఖీ చేయడానికి ఆప్టికల్ కోహెరెన్స్‌టోమోగ్రఫీ (ఓసిటి)ని ఉపయోగించామని పేర్కొన్నారు. కార్డియాలజీలో ఈ అధునాతన పరికరాలు, నూతన సాంకేతికత వల్లే ప్రక్రియ విజయవంతమైందని పేర్కొన్నారు. ముందస్తుగా గుర్తించి సరైన సమయంలో చికిత్స చేసుకుంటే శస్త్ర చికిత్సలను విజయవంతం చేయవచ్చన్నారు. ఆహారంలో నూనె పదార్థాలను తగ్గించి ప్రతిరోజు వ్యాయామం చేస్తుంటే ఇటువంటి వ్యాధులు రాకుండా జాగ్రత్తపడొచ్చని సూచించారు. ప్రస్తుతం ఎటువంటి సమస్య లేకుండా ఉన్నానని, వైద్యం చేసిన డాక్టర్ల బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. సమావేశంలో వైద్యులు, మెడికల్ సెంటర్ సిబ్బంది తదితరులున్నారు.

## పహల్గామ్ మృతులకు ఘన నివాళులు

ప్రజాపక్షం/గోదావరిఖని : గోదావరిఖని సింగరేణి ఉన్నత పాఠశాల సెక్టార్2లో కాశ్మీర్ పహెల్గామ్ ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన భారత పౌరులకు ఆదివారం ఘన నివాళులర్పించారు. బాధిత కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు. ఇలాంటి ఘటన మరోసారి పునరావృతం కాకుండా చూడాలని భారత ప్రభుత్వాన్ని కోరారు. ఆర్జీ1 ఏరియా పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినిలు కొవ్వొత్తులతో తమ సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీవో దేవాచారి, సంక్షేమాధికారి ఫిరోజ్‌ఖాన్, పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణలత, తదితరులు పాల్గొన్నారు.

## సంఘటిత పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

ప్రజాపక్షం/కరీంనగర్‌ప్రతినిధి: గ్రామీణ తపాల ఉద్యోగులు సంఘటితంగా ఉంటేనే సమస్యలు పరిష్కారమవుతాయని ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్ (ఏఐజిడిఎస్) యూనియన్ తెలంగాణ సర్కిల్ సెక్రటరీ బండి జయరాజ్ అన్నారు. గ్రామీణ తపాల ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిరంతరం పోరాటం చేసే ఏకైక సంఘం ఏఐజిడిఎస్ అని పేర్కొన్నారు. ఆదివారం కరీంనగర్‌లో ఏఐజిడిఎస్ యూనియన్ ద్వైవార్షిక సమావేశం జరిగింది. ముఖ్య అతిధిగా హాజరైన జయరాజ్ మాట్లాడుతూ గ్రామీణ తపాల ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, రావాల్సిన సదుపాయాలపై ఎప్పటికప్పుడు అధికారులతో చర్చించడం జరుగుతున్నదని, ఇప్పటివరకు సాధించుకున్న హక్కులు సంఘ పోరాట ఫలితమేనని గుర్తు చేశారు. తమ ప్రభుత్వమని చెప్పుకుంటున్న ఆ సంఘం నేతలు గ్రామీణ తపాల ఉద్యోగులకు సివిల్ సర్వెంట్ హోదా కల్పిస్తే ఏ సంఘం ఉండదని, అందరూ అందులోనే చేరతామని తెలిపారు. పదేళ్ల అధికారంలో ఉండి గ్రామీణ తపాల ఉద్యోగుల ఏ ఒక్క సమస్య పరిష్కరించకపోగా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నదని ఆరోపించారు. వారి స్వలాభం కోసం తప్ప గ్రామీణ తపాల ఉద్యోగులకు న్యాయం చేయాలనే ఆలోచన లేనేలేదని ఆరోపించారు. ఈ విషయంలో గ్రామీణ తపాల ఉద్యోగులు ఆలోచించాలని, ఎలాంటి ప్రలోభాలకు గురికావద్దని కోరారు. తెలంగాణ సర్కిల్‌లోని అత్యధిక సభ్యులకు సభ్యత్వం ఇచ్చి కరీంనగర్ డివిజన్‌ను ముందంజలో ఉంచాలని సూచించారు. గ్రామీణ తపాల ఉద్యోగుల సమస్యల పరిష్కారం, సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం అందుబాటులో ఉంటూ అండగా ఉంటామని తెలిపారు. ఈ సమావేశంలో ఏఐజిడిఎస్ తెలంగాణ సర్కిల్ కోశాధికారి ఆంజనేయులు, వివిధ విభాగాల ముఖ్య నాయకులు రమేష్, రాంచంద్రం, దిలీప్ తదితరులున్నారు.



## ఉగ్రవాదుల దాడి హేయమైన చర్య

ప్రజాపక్షం/మల్లాపూర్ : జమ్మూ కాశ్మీర్‌లోని పర్యాటక ప్రాంతంలో హిందూ పర్యాటకులపై ఉగ్రవాదులు కాల్పులు జరిపి మారణ హోమం సృష్టించడం హేయమైన చర్య అని రేగుంట విశ్వబ్రహ్మణ సంఘ సభ్యులు అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఉగ్రవాదుల దాడిలో మరణించిన మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించి నిరసన తెలిపారు. ఉగ్రవాదులను అణచివేయడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకునే చర్యలకు భారతీయులందరూ సంపూర్ణ మద్దతుగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సదానందం, శ్రీనివాస్, లక్ష్మణ్, నర్సయ్య, రాజేష్, పవన్, సాయి, కృష్ణ, రాజేష్, ప్రసాద్ ఉన్నారు.

## సరస్వతి ఆలయానికి గడ్డి కట్టలు విరాళం

ప్రజాపక్షం/చొప్పదండి: చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయానికి మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ముస్కె వెంకటరెడ్డి 51 గడ్డి కట్టలను ఆలయానికి విరాళంగా అందజేశారు. జ్ఞాన సరస్వతి ఆలయంలో గత రెండు సంవత్సరాల కాలం నుంచి గోశాలను నిర్వహిస్తున్నారు. గోశాలలో గోమాతకు గడ్డి కట్టలు అందజేసి గోమాతపై ఉన్న మమకారాన్ని భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి, శ్రీబాష్యం నవీన్ కుమార్‌లు మాట్లాడుతూ గోమాతకు గ్రాసాన్ని అందించిన కుటుంబానికి అమ్మవారి కరుణ కటాక్షాలు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా గుమ్లాపూర్ మాజీ సర్పంచ్ ముస్కె వెంకటరెడ్డిని వారు ఆశీర్వదించారు. పలువురు దాతలు ముందుకు వచ్చి గోశాలకు గ్రాసాన్ని అందించాలని ఆలయ నిర్వాహకులు కోరుతున్నారు.

## రక్తదానం చేసిన బందారపు అజయ్ గౌడ్

ప్రజాపక్షం/చొప్పదండి: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని చొప్పదండి నియోజకవర్గ యువజన విభాగం ఇంచార్జి బందారపు అజయ్ కుమార్ గౌడ్ రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి అంటే తెలంగాణ ప్రజలకు ఇంటి పార్టీ లాగా భావిస్తారని, కచ్చితంగా భవిష్యత్తులో కెసిఆర్‌ను తిరిగి ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తామని తెలిపారు.

## ఇల్లందకుంటలో ఘనంగా ఎమ్మెస్సార్ వర్ధంతి వేడుకలు

ప్రజాపక్షం/ఇల్లందకుంట: కాంగ్రెస్ ఇల్లందకుంట మండల అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి, మాజీ పిసిసి అధ్యక్షుడు ఎమ్మెస్సార్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఎమ్మెస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి వారి సేవలను స్మరించుకున్నారు. ఎమ్మెస్సార్ తన రాజకీయ జీవితంలో ఎన్నో గొప్ప విజయాలు సాధించారని, నీతి నిజాయితీతో ప్రజల మన్ననలు పొందిన గొప్ప నాయకుడని కొనియాడారు. కార్యక్రమంలో గూడెపు సారంగపాణి, ఉప్పు శ్రీనివాస్ రెడ్డి, కనుమల్ల రామకృష్ణ, కనుమల్ల సంపత్, గంగారపు మహేష్, కారింగుల రాజేందర్, అన్నం ప్రవీణ్, వంగ రామకృష్ణ, బుర్ర రమేష్, మీస రాజయ్య తదితరులున్నారు.

## మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన బిజెపి నాయకులు

ప్రజాపక్షం/గంగాధర: ప్రధాని నరేంద్రమోడీ ప్రతి నెల చివరి ఆదివారం నిర్వహించే మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని గంగాధర మండలం రంగారావుపల్లి గ్రామంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు వీక్షించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మన్‌కీబాత్ ద్వారా దేశ ప్రజలతో నరేంద్ర మోడీ తన ఆలోచనలను పంచుకోవడం శుభపరిణామన్నారు. ఈ కార్యక్రమంలో దేశ భద్రత, అభివృద్ధి అంశాలపై ప్రధాని ప్రజలతో ముచ్చటించారని తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పంజాల ప్రశాంత్, జిల్లా కిసాన్ మోర్చా నాయకులు రవీందర్ రెడ్డి, ఎట్టెపు కనకయ్య, మండల ప్రధాన కార్యదర్శి రేండ్ల శ్రీనివాస మండల ఉపాధ్యక్షులు ఒడ్నాల రాజు, బూత్ అధ్యక్షుడు బండ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రదాడిని ఖండిస్తూ ఖనిలో బంద్

ప్రజాపక్షం/గోదావరిఖని : కాశ్మీర్ పహెల్గామ్ ఉగ్రదాడిని ఖండిస్తూ పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పట్టణంలో వ్యాపార, వాణిజ్య సంస్థలు, దుకాణాలు స్వచ్ఛందంగా ఆదివారం బందు పాటించాయి. హిందూ ఐక్య సంఘాల ఆధ్వర్యంలో వ్యాపారస్తులు, ప్రజలు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ప్రధాన చౌరస్తా వద్ద మానవహారం చేపట్టారు. అమాయక పర్యాటకులను కాల్చి చంపిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలన్నారు. ఇలాంటి ఘటనలు మరోమారు జరగకుండా పటిష్ట భద్రత ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో దీటి బాలరాజు, బొంతల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## పహల్గామ ఉగ్రదాడిపై బిజెపి నాయకుల క్యాండిల్ ర్యాలీ..

ప్రజాపక్షం/లోకేశ్వరం : లోకేశ్వరం మండలంలోని వట్టోలి గ్రామంలో పహల్గాం ఉగ్ర దాడికి ఖండిస్తూ మండల బిజెపి అధ్యక్షుడు సాయన్న,గ్రామస్తులు యువకులు ఉగ్రదాడిలో మృతి చెందిన వారికి ప్రగాఢ సాను భూతి తెలియజేస్తూ వారి ఆత్మశాంతి చేకూరాలని క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు అలాగే ఆసుపత్రిలో ఉన్న క్షతగాతులు త్వరగా కోలుకోవాలని భగవంతునికి ప్రార్థనలు చేశారు.చనిపోయిన వారి ఆత్మ శాంతి చేకూరాలని మౌనం పాటించారు.

## మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దు : దిలావర్పూర్ ఎస్ఐ

ప్రజాపక్షం/దిలావర్పూర్ : దిలావర్పూర్ మండలంలో మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని,ఇచ్చిన చట్టరీత్యా నేరమని,కేసులు నమోదు చేయబడుతుందని దిలావర్పూర్ ఎస్ఐ లోక సందీప్ అన్నారు.ఆదివారం రోజున జిల్లా ఎస్పీ డా.జానకి షర్మిల ఆదేశాలతో మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ పలువురు మైనర్లను అదుపులోకి తీసుకుని వారి తల్లిదండ్రులను పిలిచి కౌన్సిలింగ్ ఇచ్చారు. మైనర్లకు వాహనాలిస్తే ఏదైనా జరగరానిది జరిగితే తల్లిదండ్రులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.ఇప్పటికైనా ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని సూచించారు.

## వరంగల్ సభకు తరలిన బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు..

ప్రజాపక్షం/సోన్ : బి.ఆర్.ఎస్ పార్టీ 25 వసంతాల మహోత్సవానికి పురస్కరించుకొని వరంగల్లోని ఎల్కతుర్తిలో ఆదివారం జరిగే బి.ఆర్.ఎస్ పార్టీ సమావేశానికి మండలంలోని న్యూ వెల్మల్ గ్రామంలో నుండి గులాబీ దళం నాయకులు బయలుదేరినారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# అందని రైతుబంధు.. అయోమయంలో అన్నదాత

ప్రజాపక్షం / ఆర్మూర్ :మండలంలోని చేపూర్ (పల్లె) గ్రామానికి చెందిన నిరుపేద చిన్న సన్నకారు రైతు దేగొండ నరేష్‌కు పంటల సాగుకోసం ప్రభుత్వం ఇవ్వాల్సిన రైతు బంధు డబ్బులు ఇప్పటికి రాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. తనపేరుపై 34 గుంటల సాగు భూమి ఉంది. గత ప్రభుత్వ హయాంలో వానకాలం, యాసంగి పంటలకు ముందుగానే రైతు బంధు డబ్బులు బ్యాంకులో జమయ్యేవి. వాటితో ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసేవాడు. ప్రభుత్వం ఐదు ఎకరాల లోపు ఉన్న రైతులకే ఇప్పటివరకు పంట సాయం అందించింది. ఇప్పటివరకు రైతు బంధు డబ్బులు రాకపోవడంతో అప్పుతెచ్చి ఎరువులు కొని పంటను సాగుచేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే తన 34 గుంటల భూమికి రైతుబంధు డబ్బులు అందించాలి. కెసిఆర్ ప్రభుత్వంలో ఎలాంటి సమస్య లేకుండా త న అకౌంట్‌లో డబ్బులు జమయ్యేవి. సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో బ్యాంకు చుట్టు చెప్పులు అరిగేలా తిరిగినా ప్రయోజనం లేకుండా పోయిందని రైతు వాపోతున్నాడు. ఈ ప్రజాపాలన ప్రభుత్వంలో ఇంతవరకు తన అకౌంట్‌లో డబ్బులు జమ కాలేవని సన్నకారు రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఇప్పటికైనా లోపం ఎక్కడుందో గుర్తించి తన కు రైతుబంధు వర్తింపజేసేటట్టు అధికారులు, ప్రభుత్వం చూడాలని విజ్ఞప్తి చేస్తున్నాడు.

# ఆర్మూర్ పట్టణంలో గులాబీ వాహనాల ర్యాలీ



ప్రజాపక్షం / ఆర్మూర్ : సోమవారం నియోజకవర్గం నలుమూలల నుంచి బిఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు తమ తమ గ్రామాలలో పార్టీ జెండాలను ఆవిష్కరించిన తరువాత ఆర్మూర్ పట్టణానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నేతలు, శ్రేణులు ఆర్మూర్ పట్టణంలో దాదాపు 400 పైగా వాహనాలతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పాల్గొన్నవారంతా ఆర్మూర్ ప్రజల పంతం కాంగ్రెస్, బిజెపిల అంతం అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈ ర్యాలీలో మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి పాల్గొన్నారు. తరువాత సామూహికంగా వరంగల్ వెళ్లారు. ఇదిలా ఉండగా ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి ఆవిర్భావ వేడుకలను ఘనంగా ప్రారంభించారు. అనంతరం కార్యకర్తలతో సంతోషాన్ని పంచుకున్నారు. నాడు స్వరాష్ట్ర సాధనకు మనం ఉద్యమిస్తే ఇప్పుడు సాధించుకున్న స్వరాష్ట్రాన్ని కాంగ్రెస్ కబంద హస్తాల నుంచి రక్షించుకునే మరో ఉద్యమానికి వరంగల్ రజతోత్సవ సభ అంకురార్పణ చేస్తుందని, ఈ సందర్భంగా ఆయన పార్టీ శ్రేణులతో అన్నారు. అనంతరంజీవన్‌రెడ్డి వరంగల్ బయల్దేరిన వాహన శ్రేణికి గులాబి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ నేతలకు, వాహనాల డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. పార్టీ నాయకులతో కలిసి జీవన్‌రెడ్డి కూడా వరంగల్ బాటపట్టారు.

# వరంగల్ రజతోత్సవ సభకు తరలిన బిఆర్ఎస్ శ్రేణులు



ప్రజాపక్షం/కాసిపేట : హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాల రజతోత్సవ సభకు బెల్లంపల్లి నియోజకవర్గం కాసిపేట మండలం నుంచి భారీగా బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు వెల్డి శ్రావణ్‌కుమార్ అధ్యక్షతన పార్టీ జెండా ఎగరవేసి తరలివెళ్లారు. ఈ సందర్భంగా మాజీ జడ్పిటిసి పల్లె చంద్రయ్య మాట్లాడుతూ బెల్లంపల్లి మాజీ ఎంఎల్‌వి దుర్గం చిన్నయ్య ఆదేశాల మేరకు కాసిపేట మండల నుండి సుమారు వెయ్యి మంది కార్యకర్తలు సభ విజయవంతం చేయడానికి వెళ్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దనపల్లి మాజీ ఎంపిటిసి కొండబత్తుల రాంచందర్, కుంట శేఖర్, శ్రీనివాస్, సోమగూడెం (కె) పార్టీ అధ్యక్షులు రమేష్, వినయ్, చింతల భీమయ్య, రెడ్డి కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాలలో చల్లటి అంబలి కేంద్రాలు



ప్రజాపక్షం/మంచిర్యాల :వేసవి తాపాన్ని తట్టుకునేందుకు మంచిర్యాల నియోజకవర్గంలో అంబలి పంపిణీ కేంద్రాలు ప్రారంభమయ్యాయి. కీర్తిశేషులు కొక్కిరాల రఘుపతి రావు, చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎంఎల్‌ఏ కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు చొరవతో ఈ కేంద్రాలు ఏర్పాటయ్యాయి. మంచిర్యాల డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్‌సాగర్ రావు తనయుడు కొక్కిరాల ఉదయ్ చరణ్‌రావు పట్టణంలోని బస్టాండ్, మార్కెట్, ఐబి చౌరస్తాలో, నస్పూర్‌లోని సిసిసి కార్నర్, శ్రీరాంపూర్ కాలనీలో ఈ కేంద్రాలను ప్రారంభించారు. ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజలకు ఉచితంగా అంబలి అందించనున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రజలకు ఉపశమనం కలిగించే ఈ ప్రయత్నాన్ని పలువురు అభినందించారు.

మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని తిలక్‌నగర్‌లో జరిగిన శ్రీ పోచమ్మ బోనాలు, అష్టాదశ వార్షికోత్సవ సంబరాల్లో మంచిర్యాల డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల చరణ్ రావు పాల్గొన్నారు. అమ్మవారికి బోనం ఎత్తుకొని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులతో తిలక్‌నగర్ సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి కమీషన్లపై ఉన్న శ్రద్ధ రైతులపై లేదు



ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :కాంగ్రెస్ ప్రభుత్వానికి కమీషన్లపై ఉన్న శ్రద్ధ రైతుల మీదు లేదని వడ్ల కొనుగోలులో విఫలమైన కాంగ్రెస్ నాయకులు రాజీనామా చేయాలని ఆర్మూర్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. రాత్రి కురిసిన అకాల వర్షం కారణంగా కొనుగోలు కేంద్రాలలో తడిసిన పంటను పరిశీలించటానికి రైతులను పరామర్శించటానికి శ్రద్ధానంద్ గంజ్‌లోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన మాట్లాడారు. రైతులు పండించిన ప్రతి గింజ కొంటామని గొప్పలు పలికిన రాష్ట్ర ప్రభుత్వం వడ్ల కొనుగోలులో పూర్తిగా విఫలమైందన్నారు. 15 రోజుల నుండి తెలంగాణలో అకాల వర్షాలకు రైతులు తాము పండించిన పంట నష్టపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమా కుట్టినట్లుగా కూడా లేదని మండిపడ్డారు. గన్నీ బ్యాగ్‌లా కొరత, హమాలీ కొరత లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. రైస్‌మిల్లర్ల సమస్యల కొనుగోలు కేంద్రాలోని పలు సమస్యలపై అదనపు కలెక్టర్‌తో చరవాణిలో మాట్లాడి త్వరితగతిన సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి శకుంతల, బీజేప నాయకులు కార్పోరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

## 31 ఏళ్ల అపూర్వ కలయిక..



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : నిర్మల్ పట్టణంలోని బ్రహ్మపురి కాలనీలో గల శ్రీ సరస్వతి శిశు మందిర్ ప్రాథమిక పాఠశాల పూర్వ విద్యార్థులు 31 సంవత్సరాల తర్వాత ఆత్మీయంగా కలుసుకున్నారు. ఆదివారం నిర్మల్ పట్టణంలోని స్థానిక ఉత్సవ్ ఫంక్షన్ హాల్లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకొని పాత స్నేహితులందరూ కలుసుకున్నారు.ఒకరినొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకుని తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సత్కరించారు.అనంతరం తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందభాష్పాలతో ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు.

## తల్లిదండ్రులు జాగ్రత్త..!

### మైనర్ లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు...సిఐ గోవర్ధన్ రెడ్డి..



ప్రజాపక్షం/సోన్ : జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు సోన్ మండల కేంద్రంలో సీఐ గోవర్ధన్ రెడ్డి సిబ్బందితో కలిసి ఆదివారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.వీరు మాట్లాడుతూ మైనర్ లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చర్యలు తప్పవన్నారు.సరైన పత్రాలు లేని పలు వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.ప్రతి ఒక్కరూ వాహనాలకు నంబర్ ప్లేట్లు కనిపించే విధంగా పెట్టుకోవాలని,వాహనాలకు సంబంధించిన పత్రాలు ఉండాలని అన్నారు.

## రజతోత్సవ సభకు తరలిన బిఆర్ఎస్



ప్రజాపక్షం/కాగజ్‌నగర్ : బిఆర్ఎస్ పార్టీ పురుడు సంవత్సరాలు పూర్తిచేసుకుని 25వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా కాగజ్‌నగర్ వ్యాప్తంగా గులాబి సైన్యం సందడి నెలకొంది. బిఆర్ఎస్ రజతోత్సవ సభ నేపథ్యంలో ఆదివారం సిర్పూర్ నియోజకవర్గ పరిధిలోని ఏడు మండలాల్లో పల్లెల్లో బిఆర్ఎస్ పార్టీ జెండా సగౌరవంతో రెపరెపలాడి. అనంతరం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఎగురవేసి చలో వరంగల్ కార్యక్రమానికి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నివాసం నుంచి తెలంగాణ చౌరస్తాలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మండల పార్టీ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఘన సన్మానం

ప్రజాపక్షం / ఆర్మూర్ : ఇంటర్ మొదటి సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు శ్రీ భాషిత పాఠశాల కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ అభినందనలు తెలిపారు. ఆర్మూర్‌లోని శ్రీభాషిత పాఠశాలలో 2023–2024 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఈ సంవత్సరం ఇంటర్ మొదటి సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన ఆర్.భవేష్ రాజ్, జె.రిషిక్ 457/470, 466/470 ఎంపిసిలో, జె.రిషిత్ తేజ బైపిసిలో తేజ, 437/440 లను పాఠశాల కరస్పాండెంట్ సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ ముగ్గురు విద్యార్థులు మా పాఠశాలలో నర్సరీ క్లాస్ నుంచి పదవ తరగతి వరకు చదివారు. వారు కష్టపడి చదివి జూనియర్ ఇంటర్‌లో మంచి మార్కులు సాధించినందుకు చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు.

## ముగిసిన మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష..

### సెంటర్ ను విజిట్ చేసిన డిఇఒ



**ప్రజాపక్షం/కుంటాల :** నిర్మల్ జిల్లా కుంటాల మండల కేంద్రంలో గల మోడల్ స్కూల్ లో ఆదివారం ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది.6వ తరగతి ప్రవేశానికి 275 మంది విద్యార్థులు హాజరయ్యారు.7 నుండి పదవ తరగతి ప్రవేశానికి 216 మంది విద్యార్థులు అటెండ్ అయ్యారని ప్రిన్సిపాల్ నవీన్ కుమార్ తెలిపారు.పరీక్ష కేంద్రాన్ని డీ.ఈ.ఓ రామారావు తనిఖీ చేశారు.

## మైనర్లకు వాహనాలు ఇవ్వరాదు ఎస్సై అశోక్



**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని లోకేశ్వరం,పుస్పూర్,కాండ్లి హవర్గా గ్రామాలలో వాహనాల తనిఖీ చేయడం జరిగింది.ఇందులో భాగంగా మైనర్ డ్రైవింగ్ చేస్తున్నటువంటివ వాహనాలను ఏడు వాహనాలు సీజ్ చేసి అట్టి మైనర్లకు,వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించి వాహనం యొక్క యజమానిపై కేసు నమోదు చేయడంమైనది కావున మండల ప్రజలందరూ ఎట్టి పరిస్థితులలో మైనర్లకు వాహనాలు ఇవ్వరాదు అదేవిధంగా వాహనాలకి అన్ని రకాల పత్రాలు ఉంచుకోవాలని ఎస్ఐ అశోక్ తెలియజేశారు.తనిఖీల్లో భాగంగా ఏఎస్ఐ దిగంబర్,కానిస్టేబుల్ రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## నందిపేట్‌లో గ్రంథాలయ స్థలం పరిశీలన

**ప్రజాపక్షం / నందిపేట్ :** నందిపేట్ మండల కేంద్రంలో ఆదివారం జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి గ్రంథాలయ స్థలాన్ని పరిశీలించారు. గ్రామస్తులతో కలిసి బస్టాండ్ ప్రాంతంలో శాఖ గ్రంథాలయం భవనం నిర్మించనున్నారు. త్వరలో భవన నిర్మాణం గురించిచర్యలు తీసుకోనునున్నట్టు అంతరెడ్డి రాజారెడ్డి తెలిపారు.

## వరంగల్ తరలివెళ్లిన బిఆర్ఎస్ నాయకులు

**ప్రజాపక్షం / నందిపేట్ :** వరంగల్‌లోని ఎల్కతుర్తిలో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ వేడుకలకు నందిపేట్ మండల గ్రామాల నుంచి నాయకులు కార్లలో బయల్దేరి వెల్లారు. బహిరంగ సభలో పార్టీ శ్రేణులను ఒకతాటిపైకి తెచ్చేందుకు, రాష్ట్రంలో పార్టీ అధికారం కోల్పోయి 17 నెలలు కావస్తున్న సందర్భంగా పార్టీ నాయకులలో ఆత్మవిశ్వాసం నింపేందుకు కెసిఆర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు నాయకులు రజతోత్సవానికి తరలివెళ్ళారు.

## దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/మంచిర్యాల :** కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న బిజెపి కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్ట సవరణలను ఉపసంహరించుకోవాలని కార్మిక సంగాలు డిమాండ్ చేశాయి. మే 20న జరగబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చాయి. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మార్క్స్ భవన్‌లో జరిగిన కార్మిక సంఘాల సదస్సులో పులువురు నాయకులు మాట్లాడారు. ఈ సదస్సులో ఐఎఫ్‌టియూ జాతీయ ప్రధాన కార్యదర్శి టి. శ్రీనివాస్, సిఐటియూ జాతీయ కోశాధికారి ఎం. సాయిబాబా, ఎఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు, టియూసిఐ రాష్ట్ర కార్యదర్శి సూర్యం, ఎఐఎఫ్‌టియూకు చెందిన పోచమల్లు, ఎఐసిసిటియూకు చెందిన మూర్తి, ఉద్యోగుల సంఘం నాయకులు జైపాల్ సింగ్, టిఎన్‌టియూసికి చెందిన మణిరామ్ సింగ్, ఎల్ఐసి నాయకులు రంగు రాజేశం, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 44 కార్మిక చట్టాలను యథావిధిగా కొనసాగించాలని, కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అసంఘటిత రం గకార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రభుత్వ రంగ సంస్థలకు ప్రభుత్వ ఆధీనంలోనే ఉంచాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఉపసంహరించుకోవాలని, స్కీమ్ వర్కర్లను క్రమబద్ధీకరించాలని, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐటియూసి నాయకులు మిట్టపల్లి పౌలు, ఖలీందర్ అలీ ఖాన్, దాగం మల్లేష్, ఐఎన్‌టియూసి నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్, బ్రహ్మానందం, జాఫర్, సిఐటియూ నాయకులు రంజిత్, ప్రకాష్, రాజేశ్వరి, టియూసిఐ నాయకులు జాడి దేవరాజు, ఎఐటియూసి నాయకులు లక్ష్మి కాంతం, తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు పోయిందో ఇక సెల్ సిగ్నల్స్ అంతే..

**ప్రజాపక్షం/తిర్యాణి :** తిర్యాణి మండల కేంద్రంలోని బిఎస్ఎన్ఎల్ టెలిఫోన్ ఎక్ఛేంజ్‌లో బ్యాటరీల సౌకర్యం లేకపోవడంతో కరెంటు పోయిందంటే వెంటనే బిఎస్ఎన్ఎల్ సెల్ ఫోన్ సేవలు స్తంభించి పోతున్నాయని మళ్లీ కరెంటు వచ్చే వరకు సెల్ సిగ్నల్స్ రావని వినయోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంవత్సరాల తరబడి ఇదే సమస్యతో వినయోగదారులు ఇబ్బందులకు గురవుతున్నా సంబంధిత బిఎస్ఎన్‌శ్రీల్ అధికారులు ఎలాంటి ర్యలు చేపట్టడం లేదని వినయోగదారులు ఆరోపిస్తున్నారు. తిర్యాణి మండలంలో గత దశాబ్దంన్నర క్రితం మొదటిసారి బిఎస్ఎన్ఎల్ సెల్ సేవలు అందుబాటులోకి రాగా మండల వాసులు బిఎస్ఎన్ఎల్ సిమ్ కార్డులు తీసుకున్నారు. ఆ తర్వాత కొంత కాలానికి మండలంలో ఇతర నెట్‌వర్క్‌లు అందుబాటులోకి రావడంతో బిఎస్ఎన్ఎల్ టెలిఫోన్ ఎక్ఛేంజ్‌లో బ్యాటరీలు చెడిపోవడంతో సిగ్నల్స్ సమస్య కారణంగా ఇతర ప్రైవేట్ నెట్ వర్క్‌ల సిమ్ కార్డులను చాలా మంది తీసుకోవాల్సిన పరిస్థితులు వచ్చాయని వినయోగదారులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం బిఎస్ఎన్ఎల్ ఇతరప్రైవేట్ నెట్ వర్క్‌ల కంటే మంచి ప్లాన్‌లను అందిస్తున్నప్పటికి ఇక్కడున్న సిగ్నల్స్ సమస్య కారణంగా వాటిని తాము వినియోగించుకోలేక పోతున్నామని వినయోగదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బిఎస్ఎన్ఎల్ సెల్ సేవలు స్తంభించకుండా తగిన చర్యలు తీసుకోవాలని వినయోగదారులు కోరుతున్నారు.

## మహనీయుల జయంతిని విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/బోధన్:** నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని ఈ నెల 30వ తేదిన నిర్వహించనున్న మహనీయుల జయంతిని విజయవంతం చేయాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర నాయకుడు పరిమి కొటేశ్వర్ రావు కోరారు. బోధన్ పట్టణంలోని తాలుకా రైస్‌మిల్ అసోసియేషన్‌లో ఆదివారం ప్రెస్ మీట్‌లో మాట్లాడారు. కోటేశ్వర్ రావు మాట్లాడుతూ.. ఏప్రిల్ నెలలో మహనీయుల పుట్టిన రోజులు ఉన్నందన 30వ తేదిన భారీ సంఖ్యలో మహనీయుల జయంతులను నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమం ఉమ్మడి రాష్ట్రంలో కేవలం బోధన్‌లోనే జరపడం విశేషమన్నారు. బోధన్ పట్టణంలోని రాఘవులు రైస్‌మిల్ ప్రాంతం నుంచి ర్యాలీ నిర్వహిస్తున్నట్లు అంబేడ్కర్ చౌరస్తా వరకు ఈ ర్యాలీ కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర బృందం అమ్మే సామ్మే కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ హక్కుల పరిరక్షణ కమిటీ నాయకులు నీరడి ఈశ్వర్, నీరడి రవి కుమార్, కొంద్ర వెంకటి, సింగడి పాండు, సూర్యకాంత్, దేవేందర్, కారం స్వామి, రాహులు, సురేందర్ పాల్గొన్నారు.

## విడిసిలను రద్దు చేయాలని బొమ్మగాని ప్రభాకర్ డిమాండ్



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** జిల్లాలోని ఆయా గ్రామాలను వీడీసీ సంఘాలు మితిమీరిపోతున్నాయని చాలా గ్రామాల్లో కులబహిష్కరణ చేస్తున్నానని ఇలా చేయటం చట్టప్రకారం నేరమని తక్షణమే వీడీసీలను రద్దు చేయాలని గీత పనివారాల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్, సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదిలారం బాల్కొండ నియోజకవర్గం ఏర్గట్ల మండలంలోని తాళ్లరాంపూర్‌లో తెలంగాణ గీత పనివారల సంఘం ఆధ్వర్యంలో తాళ్లరాంపూర్ గౌడ సంఘం భవనంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్‌తో కలిసి మాట్లాడారు. గ్రామాభివృద్ధి కమిటీ చేసిన చర్యలపై చట్టప్రకారం న్యాయం చేస్తామని వారికి మనోధైర్యం తెలిపారు. ఈ సందర్భంగా గీత పనివారాల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్ మాట్లాడుతూ తాళ్లరాంపూర్‌లో శ్రీరామనవమి రోజున మహిళలకు రామాలయం నుండి బయటకు పంపి వారి ఆత్మగౌరవాన్ని దెబ్బ తీయటం జరిగిందని దీనిపై జిల్లా కలెక్టర్, పోలీసు సిబ్బంది బాధ్యత తీసుకుని సంబంధిత కుటుంబాలకు న్యాయం చేయాలన్నారు. గీత కార్మికులు కల్లు తీసే వనాన్ని తగలబెట్టిన వారిపై ఎక్సైజ్ చట్టం ప్రకారం కేసులు పెట్టి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. తెలంగాణ గీత పనివారాల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయ గౌడ్, సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్‌లు మాట్లాడుతూ తాళ్లరాంపూర్ ఘటననే కాకుండా గ్రామాభివృద్ధి కమిటీల వల్ల ఈ ప్రాంతంలో గతంలో కూడా అనేక కులాల వారిని ఇబ్బందులకు గురి చేశారని గ్రామబహిష్కరణలు జరిగాయని కావున వీడీసీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ధైర్యంగా గీత కార్మికులు, మహిళలు ఐక్యంగా పోరాటం చేయటం గొప్ప విషయమన్నారు. తెలంగాణ గీత పనివారాల సంఘం జిల్లా అధ్యక్షులు విఠల్‌గౌడ్, నర్సింలు,ఓమయ్యలు కార్మికులనుద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో ప్రభాకర్, సుదర్శన్, రఘురాం, స్వామి గౌడ్, వెంకట్‌గౌడ్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ కుంబానికి షబ్బీర్ అలీ చేయూత



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన హిందూ ఫొటోగ్రాఫర్ రమణకు ప్రభుత్వ సలహాదారు అర్బన్ ఇన్‌చార్జి షబ్బీర్ అలీ 25 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ నగదును రమణ సతీమణికి ఆదివారం అందించారు. హిందూ పత్రిక రెసిడెన్సీ ఎడిటర్ రవిరెడ్డి సూచన మేరకు షబ్బీర్ అలీ ఆర్థిక సహకారమందించారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రతినిధులు షబ్బీర్ అలీకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సంజీవ్, అహ్మద్ అలీఖాన్, ధనుంజయ్, గోవిందరాజు, రతన్ పాల్గొన్నారు.

## అపూర్వ కలయిక...



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** శ్రీ రేవతి ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 2003 2004 బ్యాచ్ విద్యార్థులు పట్టణంలోని ఎస్ఎం గార్డెన్సలో ఆదివారం పూర విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మిత్రులు అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. బోధించిన అధ్యాపకులతో మనసు విప్పి మాట్లాడుకున్నారు. అనంతరం అధ్యాపకులకు సన్మానం చేసి సరదాగా గడిపారు. ఆటపాటలతో కార్యక్రమాన్ని హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శోభ, ఉష, విజయ్ కుమార్, శ్రీనాథ్, హన్మాన్‌చారి, శ్రీనివాస్, సంతోష్, స్వప్నిల్, ఆర్. మల్లేష్, హరీష్, రాజేష్, నారాయణ, నితేష్, దాస్, కిరణ్, ఇమ్రాన్, శారద, ముబిన, వీణ, శారద, శ్వేత, సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ సభకు వెళ్లిన మండల నాయకులు

**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంతో పాటు మండలంలోని దోన్‌పాల్, తిమ్మాపూర్ తదితర గ్రామాల నుంచి ఆదివారం వరంగల్ లో జరగనున్న బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ సభలో పాల్గొనేందుకు మండలంలోని ఆయా గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఆదివారం ఉదయం బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం సందర్భంగా ఆయా గ్రామాలలో జెండాలను ఎగరేసి బస్సులలో సభకు సుమారు వెయ్యి మంది వరకు బయలు దేరి వెళ్లారు. మోర్తాడ్ నుంచి మోర్తాడ్ మాజీ సర్పంచ భోగ ధరణి ఆనంద్, జె సి గంగారెడ్డి, కొంద్రకాయల చిన్న రాజేశ్వర్, యూసఫ్, గ్రామంలోని నాయకులు, తిమ్మాపూర్ నుంచి మోర్తాడ్ పీఏసీఎస్ ఛైర్మన్ ఛైర్మన్ బంధం అశోక్ రెడ్డి, గ్రామంలోని నాయకులు, కార్యకర్తలు, దోన్‌పాల్ నుంచి గ్రామంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భారీ ఎత్తున తరలివెళ్లిన గులాబీ శ్రేణులు, అభిమానులు



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** బిఆర్ఎస్ రజతోత్సవ సభకు జిల్లా నుంచి భారీ ఎత్తున గులాబీ శ్రేణులు, అభిమానులు తరలివెళ్లారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, గణేష్, బాజిరెడ్డి గోవర్ధన్ ఆధ్వర్యంలో వేలాదిగా నాయకులు కార్యకర్తలు గ్రామ, మండల స్థాయి ఆదివారం జెండాలు ఎగురవేసి బయల్దేరారు. 25 వసంతాలు పూర్తి చేసుకున్న బీఆర్ఎస్ పార్టీ పండగను ఘనంగా జరుపుకోవడం కోసం ఉత్సాహంగా నినాదాలు చేస్తూ తరలివెళ్లారు. క్యాక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## మన్ కీ బాత్‌ను వీక్షించిన నాయకులు

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : పిఎం మోడీ మన్‌బాకీ భారత్ కార్యక్రమం ఆదివారం మండల నాయకులు కార్యకర్తలతో కలిసి వీక్షించామని మండల అధ్యక్షులు మహిపాల్ యాదవ్ తెలిపారు. పిఎం మోడీ తన మన్ కీ బాత్‌లో జమ్మూకాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు. ఈ దాడిలో 28 మంది చాలా మంది పర్యాటకులు, ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడి దేశ ఆత్మపై దాడి ఉగ్రవాదులు వారి సహాయకులను ఎక్కడైనా వెతికి శిక్షిస్తామని వారు ఊహించలేని శిక్షను అనుభవిస్తారని మోడీ ఉద్వేగపూరితంగా మాట్లాడినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కర్క గంగారెడ్డి, గంగాదాస్ పాల్గొన్నారు.

## కెసిఆర్ బహిరంగ సభకు తరలిన బిఆర్ఎస్ శ్రేణులు



ప్రజాపక్షం/ఎడపల్లి: పార్టీ ఆవిర్భవించి 25వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వరంగల్ లో కేసీఆర్ ఆధ్వర్యంలో నిర్వహించే రజతోత్సవ సభకు నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం బీఆర్ఎస్ నాయకులు భారీగా తరలి వెళ్లారు. ఈ మేరకు మండల అధ్యక్షుడు దేరేడి శ్రీరాం ఆధ్వర్యంలో మండలంలోని ఆయా గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు జనాలను సమీకరించి సభకు భారీగా వాహనాల్లో తరలించారు. అంతకుముందు ఎడపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించి సభకు తరలివెళ్లారు.

## ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠాపణను విజయవంతం చేయండి



ప్రజాపక్షం/నిజాంసాగర్: నిజాంసాగర్ మండలంలోని గాలీపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన రేణుక ఎల్లమ్మ దేవి ఆలయంలో అమ్మవారి విగహ ప్రతిష్ఠాపణ నిర్వహించనున్నట్లు గౌడసంఘం నాయకులు ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఇందులో భాగంగా గ్రామదేవతల ఊరేగింపు, 6వ తేదీనా గణపతిపూజ, 7న హోమం, జోగిని కార్యక్రమాలు నిర్వహించబడతాయని, 8న విగ్రహ ప్రతాణ ప్రతిష్ఠ, అమ్మవారి దర్శన, పూజా, 9న ఎల్లమ్మ జమదగ్ని కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామంలోని గౌడ కులస్థులందరూ సకాలంలో హాజరు కావాలన్నారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ సభకు జిల్లా నుండి జన ప్రవాహం

### బిఆర్ఎస్ వాహన శ్రేణిని జెండా ఊపి ప్రారంభించిన జీవన్‌రెడ్డి



ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ : ఏం పిల్లడో ఎల్దమొస్తవా.. ఎల్కతుర్తికి, పోరుబిడ్డ కెసిఆర్‌ను చూసేందుకు, ఆయన చెప్పే మాటలు వినేందుకు అని నిజామాబాద్ జిల్లా నుంచి ఊరూ, వాడ, పట్నాలు కూడబల్కుకుని వరంగల్ బాటపట్టాయి, అని టిఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు. ఆదివారం టిఆర్ఎస్ 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రజతోత్సవ కార్యక్రమాలను వరంగల్ జిల్లా ఎల్కతుర్తి సభకు జిల్లా నుంచి పెద్ద ఎత్తున జనసంద్రం కదిలింది. ఈ సందర్భంగా ఉదయం 8 గంటలకు జిల్లా పార్టీ కార్యాలయంలో టిఆర్ఎస్ జెండా ఎగురవేసిన జీవన్‌రెడ్డి అనంతరం వాహనశ్రేణి ప్రారంభించారు. వీధులన్ని పార్టీ నేతలు కార్యకర్తలు పార్టీ జెండాలు, ఫ్లెక్సీలతో, బ్యానర్లతో గులాబీమయం చేశారు. అన్ని పల్లెల్లో పార్టీ పతాకాలు ఆవిష్కరించి కెసిఆర్ చిత్రపటాలకు దిష్టితీశారు. అనంతరం అందుబాటులో ఉన్న వాహనాలలో ఓరుగల్లు బాటపట్టారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ నేతలకు, వాహనాల డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. పార్టీ నాయకులతో కలిసిజీవన్‌రెడ్డి కూడా వాహన శ్రేణి అగ్రభాగాన సాగుతు వరంగల్ బాటపట్టారు.

# కనీస వేతనం రూ. 26 వేలు అమలుకోసం పోరాడుదాం




ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ : కనీస వేతనం రూ. 26 వేలు అమలుకోసం పోరాడుదాం, మునిసిపల్ కార్మికులను పాలక వర్గాలు మాటల్లో పొగడుతున్నాయని, కానీ ఆచరణలో వారికి ఎలాంటి ఓదార్పు దక్కడం లేదని తెలంగాణ ప్రగతిశీల మునిసిపల్ వర్కర్స్ యూనియన్ టియుసిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుదాకర్ అన్నారు. టియుసిఐ ఆద్వర్యంలో నగరంలోని వివిధ సర్కిల్లలో మునిసిపల్ డ్రైవర్లు, కార్మికులు 139 వ మేడే పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మునిసిపల్ కార్మికులకు ఉద్యోగ, ఆరోగ్య భద్రత లేదన్నారు. రోజురోజుకు పనిభారం పెరుగుతు, వేతనాలు తగ్గుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలలో 15 చట్టాలను కేంద్ర ప్రభుత్వం అడ్రస్ లేకుండా చేస్తు, మిగతా 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా ఆమోదించి, అమలు చేయాలని చూడడం వల్ల కార్మికులు కట్టు బానిసలుగా మారబోతున్నారని అన్నారు. మేడే స్పూర్తితో కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ కార్మికుల రెగ్యులరైజేషన్, సమాన పనికి సమాన వేతనం కోసం, ఉద్యోగ, సామాజిక భద్రత కోసం పోరాడాలన్నారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను నిలుపుదల చేయాలని, పనిగంటల పెంపుదలను వ్యతిరేకిస్తు జిల్లాలో 139 వ మేడే జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు డి.రవికిరణ్, ఎన్.రవి, మునిసిపల్ డ్రైవర్లు, కార్మికులు రాము, శాంతికుమార్, విజయ్, లక్ష్మ ణ్, సంతోష్ గౌడ్, సాయిలు, నరేష్, భూపతి, జగదీష్, గంగమణి, యాదమ్మ, శైలజ, శ్రీధర్, నాగరాజు, అశోక్, విజయలక్ష్మి , గంగాధర్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక



ప్రజాపక్షం/ నస్పూర్ : నస్పూర్ ఏరియాలోని ఎస్సి,ఎస్టి ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రి.నెం. (1033/77) జాతీయ ఉపాధ్యాక్షులు మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు ఆధ్వర్యంలో నూతన కమిటిని ఆదివారం ఎన్నుకున్నారు. ఈ సందర్బంగా రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ గతంలోని పాత కమిటిని పూర్తిస్థాయిలో రద్దు చేశామని పేర్కొన్నారు. శ్రీరాంపూర్ పట్టణ అధ్యక్షులు జల్లి సతీష్, ఉపాధ్యాక్షులు పైడిపల్లి సాయికుమార్ గౌడ్, చిరంజీవి, ఎస్కే భాష, సిహెచ్ వినోద్, ప్రధాన కార్యదర్శులు కుసనపల్లి సతీష్. కే సతీష్, టి సమ్మయ్య, గౌరవ అధ్యక్షులు జాగిరి రాజేష్, చిలుముల విలాస్, తోకల వెంకటేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ నీలవేన కుమార్, రెడపాక లక్ష్మ ణ్, తిరుపతి, కోశాదికారిగా రమేష్‌లను నియమించినట్లు తెలిపారు. సంఘంకు ఎటువంటి సంబంధం లేని వ్యక్తులు ఎలాంటి కార్యక్రమాలను చేపట్టరాదని స్పష్టం చేశారు. ఒకవేళ అటువంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలకు బాధ్యులు కావాల్సి వస్తుందని హెచ్చరించారు. అనంతరం నూతన నాయకత్వంలో మహనీయుడు అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని, అన్ని వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ప్రమాణాలను చేయించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కాంపల్లి సతీష్, మైస రాజయ్య, జిల్లా అధ్యక్షులు నెరువట్ల రాజయ్య పాల్గొన్నారు.

# వరంగల్ బయల్దేరిన బిఆర్ఎస్ శ్రేణులు



ప్రజాపక్షం / బాన్సువాడ : బాన్సువాడ పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుండి ఆదివారం వరంగల్‌లో నిర్వహించే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ బహిరంగ సభకు మాజీ మునిసిపల్ వైస్‌ఛైర్మన్ షేక్ జుబేర్ ఆధ్వర్యంలో భారాస శ్రేణులు బస్సులు, వాహనాల్లో బయల్దేరి వెళ్లారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ నేపథ్యం నుంచి పుట్టిన పార్టీ బిఆర్ఎస్ అని, టిఆర్ఎస్ పార్టీతోనే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందన్నారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ హయాంలో ప్రజలకు సకాలంలోసంక్షేమ పథకాలు రాష్ట్రం అభివృద్ధి జరిగిందన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు తీవ్ర నిరాశలో ఉన్నారన్నారు. మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్ ప్రసంగాన్ని వినేందుకు ప్రజలు ఆసక్తి కనబరుస్తున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు మోచి గణేష్, సాయిబాబా, శివసూరి, రమేస్ యాదవ్, గౌస్, మౌల తదితరులు తరలివెళ్లారు.

## 29న జిల్లా కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : కెఎస్ఆర్ గార్డన్ డిచ్‌పల్లిలో ఉదయం 11 గంటలకు రాబోయే సంస్థాగత ఎన్నికల్లో భాగంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్‌రెడ్డి అధ్యక్షతన జిల్లా కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేవశం ఏర్పాటు చేయనున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, షబ్బీర్ అలీ, ఎమ్మెల్యేలు భూపతిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఈరవత్రి అనిల్, తాహెర్‌బిన్ హందాన్, కేశ వేణు విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ అన్వేష్‌రెడ్డి, ఆగ్రో ఇండస్ట్రస్ ఛైర్మన్ బాలరాజు, వినయ్‌రెడ్డి, సునీల్‌రెడ్డి వెంకట్, తిరుపతి పాల్గొంటున్నారన్నారు.

## ఘనంగా పెద్దమ్మ ఆలయ వార్షికోత్సవం



ప్రజాపక్షం/ఎడపల్లి: నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం అంబం(వై) గ్రామంలో పెద్దమ్మ ఆలయం 4వ వార్షికోత్సవ వేడుకలను ముదిరాజ్ కులస్తులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆదివారం ఆలయంలో పెద్దమ్మ తల్లికి పాలాభిషేకం నిర్వహించి, అలాగే ఆలయ ప్రాంగణంలో యజ్ఞం కార్యక్రమాలు నిర్వహించారు. ముదిరాజ్ కులస్తులు ఉదయం నుంచే ఆలయానికి పెద్ద ఎత్తున చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. యజ్ఞాలు వేద పండితులను మంత్రోచ్ఛారణల మధ్య కొనసాగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సున్నపు ఒడ్డెన్న, ప్రధాన కార్యదర్శి జనార్ధన్ ముదిరాజ్, కార్యదర్శి సున్నపు అశోక్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, గుండా శ్రీనివాస్, గండి మనోజ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సాయిబాబా ఆలయ వార్షికోత్సవ వేడుకలు



ప్రజాపక్షం/ ఎడపల్లి:నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం బాపునగర్ గ్రామంలో సాయిబాబా ఆలయ 8వ వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ఉదయం నుంచి బాబాకు పంచామృత అభిషేకం, అర్చనలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి బాబాకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆలయ పూజారి మాట్లాడుతూ.. గత 8సంవత్సరాల క్రితం గ్రామస్తులు, దాతల సహకారంతో ఆలయ నిర్మాణం చేపట్టడం జరిగిందని, బాబా ఆలయానికి ప్రతిరోజు భక్తుల తాకిడి పెరుగుతుందన్నారు. దాతల ప్రోత్సహంతో ప్రతి గురువారం అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు.

## కార్యకర్తల సమక్షంలో మండల అధ్యక్షున్ని ఎన్నుకోవాలి



ప్రజాపక్షం/నిజాంసాగర్: కార్యకర్తల సమక్షంలోనే బీజేపి మండల అధ్యక్షున్ని ఎన్నుకోవాలని కార్యకర్తల జిల్లా అధ్యక్షుడు, మాజీ పార్లమెంటు సభ్యుడు బీబీపాటిల్, మాజీ ఎమ్మెల్యే అరుణతారకు విజ్ఞప్తి చేశారు. పార్టీ జిల్లా కార్యదర్శి రాములుసేట్, మండల పార్టీ ఇంచార్జ్జి కృష్ణపటేల్‌కు ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. కార్యకర్తల మనోబావాల మేరకు ఆదివారం మండలకేంద్రంలో పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. పార్టీ అభివృద్ధికి ప్రతీ కార్యకర్త కృషిచేయాలని వారు కోరారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండలోని సెయింట్ జోసెఫ్ బాలికల ఉన్నత పాఠశాల (తోటబడి)లో 199899 మా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు 25 వసంతాలు పూర్తి చేసుకున్నందున ఆదివారం ఆత్మీయ సమ్మేళనం, రజితోత్సవం నిర్వహించుకున్నారు ఉద్యోగరీత్యా వివిధ ప్రాంతాలలో ఉన్న వారంతా హాజరై,ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు, ఈ సందర్భంగా వారు ఉపాధ్యాయులను సత్కరించుకున్నారు, ఈ కార్యక్రమంలో టి శ్వేత,ఎం సుజాత,ఏ శ్రీరజ, డా. కె. సంధ్య, బి హైమావతి మొదలగు వారు పాల్గొని విజయవంతం చేశారని వారు తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఝాన్సిరెడ్డి పరామర్శ

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని దర్దేపల్లి గ్రామానికి చెందిన చిన్న ఎల్లయ్య ప్రమాదవశాత్తు మృతిచెందిడంతో బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, నాయకులు బైరు భార్గవ్, యాకాంతరావు, భాస్కర్, గ్రామ కమిటి అధ్యక్షుడు దండయ్య, నర్సయ్య, తదితరులున్నారు.

## ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** ప్రమాదవశాత్తు బైక్‌పై నుండి పడి వ్యక్తి మృతిచెందినట్లు ఎస్ఐ ఎస్‌కె హమీద్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పడమటి కేశవాపూర్ గ్రామం హనుమాన్‌పేట్‌లో శనివారం ఉదయం ఘెర ప్రమాదం జరిగిందన్నారు. రాజపేట మండలం పాముకుంట గ్రామానికి చెందిన మృతుడు బోడపల్లి వెంకటయ్య (47) చేర్యాల వైపు మోటార్ సైకిల్‌పై వెళ్తుండగా హనుమాన్‌పేట క్రాస్ సమీపంలోకి చేరుకునేసరికి అతని బైక్ జారి గుంతలో పడి తీవ్రగాయాల పాలయ్యాడన్నారు. అతన్ని వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం మృతిచెందాడన్నారు. కేసు నమోదుచేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ హమీద్ తెలిపారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలోని కొన్నె గ్రామంలో పిట్టల నర్సమ్మ అనారోగ్యంతో మృతి చెందగా ఈ విషయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు, సామాజిక వేత్త జంగిటి విద్యానాథ్ దృష్టికి తీసుకెళ్లగానే స్పందించిన ఆయన రూ.5వేల ఆర్థిక సహాయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం చెప్పి అంత్యక్రియలకు రూ.5వేలను అందజేశారు. కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## కులమతాలకు అతీతంగా రాజ్యాంగ రక్షణ సదస్సు



**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** కులమతాలకు అతీతంగా మహబూబాబాద్ జిలా కేంద్రంలో ఈనెల 29న విఆర్ఎన్ గార్డెన్‌లో రాజ్యాంగ రక్షణ సదస్సు నిర్వహిస్తున్నట్లు మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ తెలిపారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని గుండ్లకుంట కాలనీలో సదస్సు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులు, జాతీయ మాలమహానాడు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సదస్సులో ముఖ్య అతిధిగా నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ హాజరవుతారని, ఆయనకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. దేశంలో రాజ్యాంగం ప్రమాదంలో ఉందని, మనువాదాన్ని తీసుకువర్చి రాజ్యాంగాన్ని రద్దు చేయాలని చూస్తున్నారని అన్నారు.రాజ్యాంగం ఉంటేనే మన హక్కులు ఉంటాయని అటువంటి రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని, ఏకం కావాలని ఆయన పిలుపునిచ్చారు. రాజ్యాంగంపైన జరిగే దాడిని అరికట్టేందుకు అందరూ ఏకం కావడానికే కులమతాలకు అతీతండా ఈ రాజ్యాంగ పరిరక్షణ సదస్సును ఏర్పాటుచేసినట్లు, ప్రజలు, ప్రజాస్వామికవాదులు హాజరై ఈ సదస్సును విజయవంతం చేయాలని పిల్లి సుధాకర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు చీపిరి యాకయ్య, మాలమహానాడు రాష్ట్ర నాయకులు తవ్వ జయపాల్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి నెలా అన్న ప్రసాద వితరణ చేయడం అభినందనీయం

### ప్రముఖ వైద్యులు డాక్టర్ ధర్మపురి అగస్త్య



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** పేద ప్రజల ఆకలి తీర్చాలనే సదుద్దేశ్యంతో ప్రతి నెల అన్న ప్రసాద వితరణ చేయడం అభినందనీయమని ప్రముఖ శస్త్ర చికిత్స వైద్యులు డాక్టర్ ధర్మపురి అగస్త్య అన్నారు. శ్రీ భద్రకాళి వీరభద్ర సేవాసమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఆదివారం హనుమకొండ బాలసముద్రంలోని కూడలిలో నిర్వహించగా డాక్టర్ అగస్త్య ప్రారంభించి మాట్లాడారు. ప్రతి నెల అమావాస్య రోజు అందించే అన్న ప్రసాద వితరణ పేద ప్రజల ఆకలి తీర్చడానికి ఎంతగానో ఉపయుక్తంగా ఉంటుందని అభిప్రాయ పడ్డారు. 20 మందితో ప్రారంభమైన అన్న ప్రసాద వితరణ కార్యక్రమం సభ్యులను పెంచుకుంటూ ముందుకు సాగడం సంతోషదాయకమని,ఈ సేవా సమితిలో సభ్యునిగా అవకాశం కల్పించినందుకు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలుపుతూ అభినందించారు. సేవా సమితి ముఖ్య నిర్వాహకులు పిన్నా శివకుమార్ మాట్లాడుతూ సభ్యుల సంఖ్య పెరిగిన దృష్ట్యా అన్న ప్రసాద వితరణ ఎక్కువమందికి అందించే అవకాశం కలిగిందని,సహకరిస్తున్న సభ్యులకు ధన్యవాదాలన్నారు. కార్యక్రమంలో సేవా సమితి నిర్వాహక సభ్యులు, కరీంనగర్ జిల్లా పౌర సంబంధాల అధికారి జి లక్మణ్ కుమార్, ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో వరంగల్ జిల్లా అధికారి ఎస్ శ్రీధర్,ప్రభుత్వ ఉపాధ్యాయులు కె నర్సింహారెడ్డి,ఉల్లెంగుల మహేష్,డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్,చొల్లేటి శ్రీధర్, దిలీప్,ధనుంజయ్,ప్రభాకర్ పాములపర్తి కేశవ్ కుమార్, చంద్రమోహన్, తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కుల దీక్షా దినం"మేడే "




**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** మే డే అంతర్జాతీయ కార్మిక వర్గ ఐక్యతకు సంకేతం అని, కార్మిక వర్గ విజయానికి చిహ్నం అని, కార్మిక వర్గ ప్రతిఘటన వల్లేనే ఎనిమిది గంటల పని దినం చట్టం చేయబడిందని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వివిఎస్ రావు అన్నారు ఆదివారం కాకతీయ యూనివర్సిటీలోని కామర్స్ సెమినార్ హాలులో మెట్టు రవి అధ్యక్షతన సిఐటియు రాజకీయ శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ శిక్షణా తరగతులలో లేబర్ కోడ్స్ కార్మికుల పై ప్రభావం అనే అంశంపై వి ఎస్ రావు మాట్లాడుతూ కార్మిక కోడ్ ల వలన దేశంలోని కార్మిక వర్గం తీవ్రంగా నష్టపోతుందని కార్మికులను కట్టు బానిసలుగా చేసే విధంగా ఈ కోడ్ లలో ఉందని దీనికి వ్యతిరేకంగా మేడే పోరాట స్ఫూర్తితో ఉద్యమాలు ఉద్యోగులు కార్మికులు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మే ఒకటి నుండి వారం రోజులపాటు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న నయా ఉదారవాద విధానాలను ప్రతిఘటిస్తూ కార్మికులను ఐక్యం చేస్తూ మేడే ను జరపాలని ఆయన పిలుపునిచ్చారు.నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని ప్రజల ఆస్తులను ప్రైవేటుపరం చేయరాదని భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని రాజ్యాంగం ద్వారా పొందిన ప్రాథమిక హక్కులను నిలుపుకోవాలన్న లక్ష్యంతో 139 వ మే డే ను కార్మిక వర్గం జరుపుకోవాలని ఆయన కోరారు.సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలకు ప్రతిఘటన పోరాటాలు క్రమంగా ఊపందుకుంటున్నాయని అన్నారు. ఉద్యోగ కార్మికులకు వారానికి ఐదు రోజులు 35 గంటలు పని ఉండాలని ప్రపంచ కార్మిక సంఘాల సమైక్య (డబ్ల్యూ ఫ్ టీ యు) పిలుపు పై కార్మిక వర్గం పోరాడుతుందని , కాబట్టి ఎనిమిది గంటల పనిని ఏడు గంటలకు తగ్గించి ఆరు రోజుల పనిని ఐదు రోజులకు తగ్గించాలని రాగుల రమేష్ డిమాండ్ చేశారు.ఈ శిక్షణా తరగతులలో సిఐటియు జిల్లా నాయకులు బి. సంపత్ లతోపాటు ఉద్యోగులు కార్మికులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం చేసిన కోడూరు శివకుమార్ గౌడ్

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలోని కొన్నె గ్రామంలో పిట్టల నర్సమ్మ అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని ఆదివారం అదే గ్రామానికి చెందిన సామాజిక సేవకుడు కోడూరు శివకుమార్ గౌడ్ పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పి అంత్యక్రియలకు గాను రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మల్ల సిద్దిరాములు, యాట రామచంద్రయ్య, కురాం కనకయ్య, తేలు శ్రీనివాస్, ఇటికాల అభినయ్, పసుల రమేష్, పసుల కనకయ్య, పరుశరాములు, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ప్రజాపక్షం/మనోహరాబాద్:**మనోహరాబాద్ మండలం కేంద్రంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.మనోహరాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 20062007 సంవత్సరముకు చెందిన పూర్వ విద్యార్థులు దండుపల్లిలోని శుభం గార్డెన్ లో 18 సంవత్సరాల తర్వాత ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పట్లో చదువుకున్న పదవ తరగతి విద్యార్థులు అందరు ఈ సమ్మేళనం లో పాల్గొని, గతంలో చదువుకున్న విద్యార్థి వ్యవస్థ,వారి గత అనుభవలను ఒకరికి ఒకరు చెప్పుకోవడం జరిగింది. అలాగే స్నేహమంటే ఆడుకోవడం కాదు.ఆదుకోవడం, వాడుకోవడం కాదు, వదులుకోక పోవడం అంటు ఒకరికి ఒకరు తన అనుభవాలను చెప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో మనోహరాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పూర్వ విద్యార్థుల ఆర్థికసాయం

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** మృతి చెందినస్నేహితుని కుటుంబానికి పూర్వ విద్యార్థులు ఆర్థిక సాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు. జగదేవ్‌పూర్ మండలం తిగుల్ గ్రామానికి చెందిన కుద్దుస్ అనే యువకుడు ఇటీవల గుండె పోటుతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న చిన్ననాటి స్నేహితులు, పూర్వ విద్యర్థులు ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి కుద్దుస్ కూతురు పేరున రూ. 50 వేలు బ్యాంకులో డిపాజిట్ చేశారు. డిపాజిట్ చేసిన బ్యాంకు పత్రాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు భూమయ్య,ఆంజనేయులు, పర్శరాం, శ్రీనివాస్‌రెడ్డి, మహేష్, జలంధర్‌రెడ్డి, కరుణాకర్, నాగరాజు,పప్పు,మల్లేశం,ప్రవీణ్,కరుణాకర్‌రెడ్డి,ఐలయ్య పాల్గొన్నారు.

## సమ్మర్ క్యాంపులతో వినోదంతో పాటు విజ్ఞానం పెరుగుతుంది

### ఎంఇఒ బచ్చలి సత్తయ్య

**ప్రజాపక్షం/కొండపాక;**సమ్మర్ క్యాంపులతో వినోదంతో పాటు విజ్ఞానం పెరుగుతుందని కుకునూరుపల్లి ఎంఈఓ బచ్చలి సత్తయ్య అన్నారు.కుకునూరుపల్లి మండలంలోని తిప్పారం ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న సమ్మర్ క్యాంపును ఆదివారం పరిశీలించి, విద్యార్థులు నేర్చుకున్న అంశాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సెలవుల్లో పిల్లలు సమ్మర్ క్యాంపు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ క్యాంపుల వల్ల వినోదంతో పాటు విజ్ఞానం అందుతుందని సృజనాత్మకత పెంపొందుతుందని పేర్కొన్నాడు.ఆహ్లాదకరమైన వాతావరణంలో పిల్లలు స్వేచ్ఛగా తమ భావాలను తమ ఇష్టాలను పంచుకునే అవకాశం ఉంటుందన్నారు.ఆటలతోపాటు వివిధ అంశాలను సమ్మర్ క్యాంపులో అందిస్తున్న ఉపాధ్యాయులు అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిహెచ్ రవి, ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, మాధురి, విద్యార్థులు ఉన్నారు.

## ఏకలవ్య ఎరుకల మండల కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/మంగపేట:** మంగపేట మండలం రమణక్కపేట గ్రామ పరిధిలో ఆదివారం రోజున ఏకలవ్య ఎరుకల ఐక్యవేదిక సంఘం ములుగు జిల్లా కమిటీ అధ్యక్షులు పాలకుర్తి సమ్మయ్య అధ్యక్షతన మంగపేట మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షులుగా సముద్రపు జగదీష్ ప్రధాన కార్యదర్శిగా వెంకటేష్ ఎన్నిక అనంతరం సభ అధ్యక్షుడు పాలకుర్తి సమయ్య మాట్లాడుతూ, స్వాతంత్రం సిద్ధించి 78 సంవత్సరాలు గడుస్తున్న ఎరుకల కులస్తులు స్థితిగతులు ఏ మాత్రం మారలేదు. ఏ పాలకుడు కూడా పట్టించుకున్న పాపాన పోలేదు మైనార్టీలో ఉన్న మనకు ఇన్ని సంఘాలు ఎందుకు అనే సదుద్దేశంతో అన్ని సంఘాలను ఏకం చేసి దగాపడ్డ ఎరుకల జాతి ప్రగతి పదంపై నడిపించేందుకు అందరం ఏకం కావాలి అని ఏకలవ్య ఎరుకల ఐక్యవేదికను మొట్టమొదటిసారిగా ములుగు జిల్లాలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంఘం అన్ని జిల్లాలలో విస్తరింప చేసి సంఘాలకు అతీతంగా ఉమ్మడిగా కార్యాచరణలు తీసుకొని ముందుకు పోవడం ఈ సంఘం యొక్క ముఖ్య ఉద్దేశం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏకలవ్య ఎరుకల ఐక్యవేదిక సంఘం మండల అధ్యక్షులుగా ఎన్నికైన సముద్రపు జగదీష్ మాట్లాడుతూ, నాపై నమ్మకంతో నాకు ఇంత గొప్ప బాధ్యతను అప్పగించిన జిల్లా అధ్యక్షులు పాలకుర్తి సమ్మయ్యకి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నేను నా ఎరుకల జాతి ప్రగతి కోసం ఐక్యత కోసం ప్రతిక్షణం కృషి చేస్తానని అని అన్నారు. ఈ కార్యక్రమం తదుపరి మండల మహిళా సంఘాన్ని కూడా పాలకుర్తి సమ్మయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసి వారికి సంఘం యొక్క విధివిధానాలను తెలియజేయడం జరిగింది. ఐక్యంగా పోరాడాలి ఐక్యంగా నిలవాలి ఐక్యంగా జీవించాలి ఐక్యంగా అభివృద్ధి సాధించాలి అని వారు అన్నారు. మండల అధ్యక్షురాలుగా అంగిడి నాగలక్ష్మి ఎన్నిక కాగా ప్రధాన కార్యదర్శిగా కోట లలిత ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మేడ సాయిలు అంగిడి వెంకన్న, అంగిడి సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.